కరీంనగర్ వార్త
గురువారం 13, అక్టోబర్ 2022 | 16 పేజీలు

కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న

## జిల్లా ప్రిన్సిపాల్ మరియు సెషన్స్ జడ్జి



16లో...



## ఊరికి దూరం..

# రైతుకు భారం

కోనరావుపేట, ప్రభాతవార్త:

రైతుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు, వ్యవసాయశాఖ అధికారులను రైతులకు అందుబాటులో తీసుకరావడంతో పాటు వ్యవసాయంలో అధునిక పద్ధతులను క్షేత్రస్థాయిలో వివరించేందుకు దోహదపడేలా గ్రామాల్లో రైతు వేదికల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీంతో యుద్ధ ప్రాతిపదికన రైతువేదికలను నిర్మించి, రైతులకు అందుబాటులోకి తీసుకవచ్చింది. కొన్ని గ్రామాలను క్లస్టర్‌గా ఏర్పాటు చేసి, క్లస్టర్‌లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్, వ్యవసాయ శాఖ సమన్వయంతో ప్రతి రైతు వేదికకు రూ.22 లక్షలతో అన్ని హంగులతో 2021లో నిర్మాణాలు చేపట్టారు.అధికారుల అనాలోచిత నిర్ణయాలతో రైతు వేదికలు రైతులకు అందుబాటులో నిర్మాణాలు చేపట్టకుండా, ఊరికి దూరంగా నిర్మించారు.

- అలంకార ప్రాయంగా మారిన రైతు వేదికలు
- వేదికలో వెంటాడుతున్న సమస్యలు
- కొన్ని చోట్ల ప్రారంభానికే నోచుకోలేని వేదికలు
- లక్షలు వెచ్చించి, లక్షణంగా వదిలేశారు
- నిర్వహణ భారం మోయలేమంటున్న వ్యవసాయశాఖాధికారులు



2లో..

## నేర కేసులలో ఎవరిని

# ఉపేక్షించేది లేదు

- పోలీసులకు బాస్ ఆదేశం?
- ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల కుంభకోణంలో మరో ఎనిమిది మంది దళారులపై కేసులు
- ఆరుగురు రిమాండ్ - పరారీలో ఇద్దరు
- మావోయిస్టుల షెల్టర్ జోన్‌ను యాక్షన్ జోన్ కాకుండా చూడాలి



2లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో జరిగే కేసులలో ముఖ్యంగా ఆర్ఎఫ్‌సిఎల్ లాంటి ఉద్యోగాల కుంభకోణం కేసులలో ఎవరిని ఉపేక్షించేది లేదని రాష్ట్ర పోలీస్ డిజిపి ఎం.మహేందర్ రెడ్డి పోలీసులను ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం. రామగుండం ఫర్టిలైజర్స్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) ఉద్యోగాల కుంభకోణంలో వందలాది మంది విద్యావంతులైన నిరుద్యోగులను కొందరు దళారులు మాయ మాటలు చెప్పి ఒక్కొక్కరి వద్ద 6 నుంచి 12లక్షల రూపాయలు వసూలు చేసి దాదాపు 40 కోట్ల రూపాయల కుంభకోణం చేశారు. ఈ విషయంపై గోదావరిఖని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బహిరంగంగా చర్చలు, ఆందోళనలు జరుగుతున్నాయి.

## అధైర్యపడవద్దు... అండగా ఉంటాం

- చిన్నారులను చదివిస్తాం - కట్ట మల్లేశం కుటుంబానికి కలెక్టర్ భరోసా



16వ పేజీలో...

## గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్షకు

# పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ డా.జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. బుధవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహిణపై సమీక్ష నిర్వహించారు.

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ డా.జనార్దన్ రెడ్డి



2లో...

# ఊరికి దూరం.. రైతుకు భారం

మొదటి పేజీ తరువాయి...

దీంతో రైతులు ఏదైనా సమస్యలుంటే రైతు వేదిక వరకు వెళ్లకుండా, కేవలం గ్రామ పంచాయతీల వరకే రావడంతో, అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు. రైతులు ఎవరు రాకపోవడంతో వ్యవసాయ శాఖ అధికారులు సైతం రైతు వేదికల పక్కకు రావడం మానేశారు. దీంతో ఆలంకార ప్రాయాలుగా మారాయి. మరి కొన్ని చోట్ల రైతు వేదికలు ప్రారంభానికి నోచుకోకపోవడం పై అధికారుల పని తీరు ఎలా ఉందో అద్దంపడుతుంది. కోనరావుపేట మండలంలో 28 గ్రామాలుండగా, అందులో 6 క్లస్టర్లను ఏర్పాటు చేసి, రైతు వేదికలను నిర్మాణాలు చేశారు. అందులో ఇప్పటి వరకు నిమ్మపల్లి రైతు వేదిక నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికి ప్రారంభానికి నోచుకోలేదు. ఈ రైతు వేదికకు సమీపంలో వైన్స్ షాపు ఉండడంతో మందు బాబులకు అడ్డగా మారింది. మరి కొన్ని చోట్ల రైతు వేదికలను తాళాలు దర్శనం ఇవ్వడంతో వేదికల ముందు మొరం కుప్పులు, రాళ్ల కుప్పలతో పాటు పశువులను కట్టేస్తున్నారు. మరికొన్ని అధికారులు రాని సమయం చూసి, నర్సరీ వాచ్‌మెన్‌లకు విశ్రాంతి గదిలాగా మారిపోయాయి. రైతుల వేదికల ద్వారా వ్యవసాయ రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులు, అధునిక వ్యవసాయ పద్దతులు, పంటల సాగు కోసం రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, రైతుల సమావేశాల ఏర్పాటు, పంటల మార్పిడి పై రైతులకు అవగహన సదస్సులు, బ్యాంకుల ద్వారా రుణాలతో పాటు రైతులకు కలిగే సమస్యల పరిష్కారం కోసం ఉపయోగించుకోవాల్సిన రైతు వేదికలు నిరుపయోగంగా మారాయి. అంతేకాకుండా రైతులకు మెరుగైనా సేవలందించేందుకు ఏఈవోలు అందుబాటులో ఉండేందుకు రైతు వేదికలో నీటి కొరత, మరుగుదొడ్ల నిర్వహణ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల కరెంట్ సమస్యలు కూడా ఉన్నట్లు తెలిసింది. వాటి నిర్వహణ భారం మోయలేక ఏఈవోలు కొందరు ఆటు వైపు రావడం మానేసినట్లు తెలిసింది. గ్రామ పంచాయతీల వద్దనే రైతులను కలిసి వెళ్లిపోతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దూరంగా వేదికలు ఉన్నప్పటికి



రైతులు వ్యయప్రయసాలకు ఓర్చి వస్తే, అప్పటికి అధికారులు అందుబాటులో లేకపోవడంతో వెనుదిరుగుతున్నారు. ఫోన్‌లో సమస్యలు తెలుసుకోని, రైతులకు సమాధానం చెబుతున్నారని తెలిసింది. దీంతో గ్రామాల్లో ఉన్న రైతు వేదికలు రైతులకు ఎలాంటి ఉపయోగం లేకుండా మారిపోయాయని, వాటిలో నెలకొన్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించి, రైతులకు నిత్యం అధికారులు రైతు వేదికలో అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ రైతులు కోరుతున్నారు.

**రైతులకు అందుబాటులో ఉంటాం..**

**వెంకట్రావమ్మ, వ్యవసాయాధికారి, కోనరావుపేట**

రైతుల వేదికల్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉంటాం. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా వ్యవసాయ పద్దతులు, అవగహన కల్పిస్తున్నాం. కానీ రైతు వేదికల్లో కొన్ని సమస్యలు ఉన్నప్పటికి వాటిని త్వరలోనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటాం. క్షేత్రస్థాయిలో పంటల పరిశీలనకు, సమావేశాలకు వెళ్లినప్పుడు మాత్రమే రైతు వేదికల్లో అందుబాటులో ఉండడం లేదు.





## నేర కేసులలో ఎవరిని ఉపేక్షించేది లేదు

మొదటి పేజీ తరువాయి...

ఈ క్రమంలో ఇప్పటి వరకు ముగ్గురు ఆర్ఎఫ్‌సిఎల్ బాధిత యువకులు ఆత్మహత్యకు యత్నించారు. ఇందులో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం అంబాలపల్లికి గ్రామానికి చెందిన ముంజం హరీష్ అనే యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరు చికిత్స పొంది కోలుకున్నారు. కేసుకు సంబంధించి మంగళవారం రాత్రి గోదావరిఖని టూటౌన్ పోలీసులు 8 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇందులో హెచ్ఎంఎస్ కార్మిక నాయకుడు సిహెచ్.ఉపేందర్, తోట సంతోష్, తూము నర్సయ్య, తూము తిరుపతి, కేశవేన రామస్వామి ఈ ఆరుగురిని కోర్టుకు రిమాండ్ చేయగా, వారిని కరీంనగర్ జైలుకు తరలించినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. ఇదే కేసులో గుండు రాజు, గోపగాని మోహన్ గౌడ్ వీరిద్దరూ పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. అయితే వీరిద్దరూ కూడా ముంజం హరీష్ ఆత్మహత్యకు పాల్పడిన సందర్భంగా కోర్టులో రిమాండ్ చేయగా, వీరిద్దరూ జైలులో ఉన్నారు. ఇందులో గుండు రాజు బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ ఎనిమిది మంది భారత శిక్షా స్మృతి 417, 420, 306 రెడ్ విత్ 5ఎ 1, సెక్షన్ 34 కేసులను నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల నియామకం కోసం జరిగిన అవినీతిపై అనేక మంది నాయకులపై కేసులు నమోదు కావడం ఇప్పటికే పదుల సంఖ్యలో దళారులు జైలు పాలు కావడం గమనార్హం.

**ఆర్ఎఫ్‌సిఎల్ పైరవీకారులను ఉపేక్షించవద్దు - నక్సల్స్ సమస్య తీసుకు రావద్దు ?**

ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం చేయాలని మావోయిస్టులు ఇప్పటికే స్థానిక ప్రజాప్రతినిధితోపాటు మరికొంత మంది దళారులను హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ విషయంలో రాష్ట్ర పోలీసు బాస్ తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు మంగళవారం నాడు గోదావరిఖనికి వచ్చిన పోలీస్ బాస్ పోలీసులను ఆర్ఎఫ్‌సిఎల్ లాంటి నిరుద్యోగ యువకులను మోసం చేసిన కేసుల దందాలో ఎవరిని ఉపేక్షించకూడదని, ఇప్పటికే మావోయిస్టులు హెచ్చరించిన దరిమిలా కేసులు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరాదని, వారిని ఆదేశించినట్లు తెలిసింది. గోదావరిఖని, రామగుండం పారిశ్రామిక ప్రాంతం ఇప్పటి వరకు మావోయిస్టులకు షెల్టర్ జోన్‌గా కొనసాగుతుందని, దళారుల అరాచకాలు ఇలానే కొనసాగితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించక పోతే మావోయిస్టులు ప్రత్యేక్షంగా పాల్గొనే అవకాశాలున్నాయని, అందుకోసం దర్యాప్తును వేగవంతం చేయాలని పోలీసు అధికారులతో మాట్లాడినట్లు తెలిసింది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శాంతియుతంగా ఉన్న ప్రాంతాన్ని ఎట్టి పరిస్థితుల్లోనే మావోయిస్టుల కార్యకలాపాలను అడ్డుకోవాలని పోలీసు వర్గాలు భావిస్తున్నాయి. ఇందుకోసం వ్యూహరచనలతో ముందుకు సాగుతున్నారు. మావోయిస్టుల హెచ్చరికలను పరిగణలోకి తీసుకొని కేసును నిశితంగా పరిశీలించాలని




రామగుండం కమీషనరేట్ పరిధిలోని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**కొనసాగని అఖిల పక్ష సమావేశం - మునుగోడు వెళ్లిన ఎమ్మెల్యే**

ఇది ఇలా ఉండగా, ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు అండగా ఉంటామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఒక అఖిల పక్ష కమిటీని రూపొందించారు. ఈ కమిటీలో టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, సిపిఐఎం, సిపిఐఎంఎల్ పార్టీల సభ్యులతో ఈ అఖిల పక్షాన్ని రూపొందించారు. ఈ అఖిల పక్షం నేతృత్వంలో మృతి చెందిన హరీష్ గౌడ్‌కు 29లక్షలు ఇస్తామని ప్రకటించారు. ఇందులో ఇప్పటి వరకు 14లక్షల రూపాయలు మృతుని కుటుంబానికి చెల్లించారు. మిగిలిన 15లక్షల రూపాయలు ఆర్ఎఫ్‌సిఎల్ కాంట్రాక్టర్ నుంచి వసూలు చేసి ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. అలాగే బాధితులకు కూడా వారి సొమ్మును రిటర్న్ చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే, అఖిల పక్షం సభ్యులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం నాడు ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల డబ్బులు సేకరించడం కోసం సమావేశం నిర్వహిస్తే సకాలంలో సభ్యులు ఎవరూ రాలేదని, అందువల్ల సమావేశాన్ని వాయిదా వేసినట్లు కాంగ్రెస్, బిజెపి నాయకులు తెలిపారు. సమావేశం జరగకపోవడం వల్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బాధితులు ఏదైనా సహాయం చేయాలని, వారికి సహకారం అందించాలనే ఉద్దేశ్యంతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన తమకు సభ్యులు సహకరించి సమావేశాలకు రాకపోవడం ఎమ్మెల్యే మునుగోడు ఎన్నికల ప్రచారానికి వెళ్లడం వారు అసహనం వ్యక్తం చేశారు. అలాగే జైలులో ఉన్న నలుగురిలో ఒక వ్యక్తి బెయిలుపై రాగా ఆ వ్యక్తిని అఖిల పక్షం కమిటీ నాయకులు సంప్రదించి చర్చలు జరిపితే మరునాడు కోటి రూపాయలు ఇస్తానని తరువాత రోజు మాట మార్చినట్లు తెలిసింది. డబ్బులు వసూలు చేసిన వారు డబ్బులు వాపసు ఇవ్వకుంటే ఇంత పెద్ద మొత్తం డబ్బును 360 మందికి ఎలా ఎప్పుడు చెల్లించగలమని కమిటీ సభ్యులు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కమిటీ రూపొందించి రెండు నెలలు కావస్తున్న ఎవరికి ఏ బాధితునికి డబ్బులు చెల్లించనందు వల్ల అసలు కమిటీల్లో ఉండాలా, వద్దా అనేది అఖిల పక్షం కమిటీ నాయకులు ఆలోచిస్తున్నారు. తామేమి బాధితులకు సహకరించకుండా కమిటీలో కొనసాగడం భావ్యం కాదని బావిస్తున్నట్లుగా తెలుస్తోంది. సమస్య ఇలా ఉండగా ఎమ్మెల్యే మునుగోడు ఉప ఎన్నికల ప్రచారానికి పోవడం కూడా అఖిల పక్ష కమిటీ నాయకులు అసహనం వ్యక్తం చేశారు.

## గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**- తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ డా.జనార్ధన్ రెడ్డి**



మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 503 ఖాళీల భర్తీకి నిర్వహిస్తున్న ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 1,019 కేంద్రాల్లో 3.8 లక్షల మంది అభ్యర్థులు ప్రిలిమ్స్ పరీక్షకు హాజరవుతున్నారని అన్నారు. ఆబ్జెక్టివ్ విధానంలో జరిగే ఈ ప్రిలిమినరీ పరీక్ష ఈ నెల 16న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాల మేరకు ప్రిలిమినరీ పరీక్షలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు, విద్యుత్ సరఫరా, త్రాగునీటి సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థుల హాజరు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 16వ తేదిన ఉదయం 10:30 గంటల నుండి మద్యాహ్నం 01:00 గంట వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, బయోమెట్రిక్ విధానం ఉన్నందున అభ్యర్థులను పరీక్షా కేంద్రాల లోపలికి ఉదయం 8:30 నుండి అనుమతించాలని సూచించారు. అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 6885 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైజన్, అసిస్టెంట్ లైజన్ అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించి, ఏర్పాట్లపై చర్చించడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో సూచికల బోర్డులు అమర్చుతామని, టాయిలెట్స్, విద్యుత్ సదుపాయం, సిసి కెమారాలు సక్రమంగా ఉండేలా చూస్తామని అన్నారు. పరీక్షా సమయంలో ప్రతీ అరగంటకు ఒకసారి అభ్యర్థులకు సమయం తెలియజేసేలా సిబ్బందిని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఎస్పీ సింధూ శర్మ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అన్ని కేంద్రాల వద్ద ఒక ఎస్సై స్థాయి అధికారితో పాటు, తమ సిబ్బంది ఉంటారని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుండి పరీక్షా కేంద్రాలకు క్వశ్చన్ పేపర్‌లు బందోబస్తు మద్య తీసుకువెళ్తామని, ఆ దిశగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్ లత, అరుణశ్రీ, ఆర్డీవో మాధురి, కలెక్టరేట్ ఏవో రాజేంధర్, కలెక్టర్ సూపరెంట్లు, డిఈఓ జగన్మోహన్‌రెడ్డి, ఎస్సీ కార్పోరేషన్ ఈడి లక్ష్మినారాయణ, ఆర్టికల్చర్ ప్రతాప్ సింగ్, కాలేజి ప్రిన్సిపల్ వివిధ శాఖ అదికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్-I పరీక్షలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తాం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

గ్రూప్–1 పరీక్షలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఉన్నతాధికారులను నివేదించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ హాల్‌లో హైదరాబాద్ నుంచి గ్రూప్–1 పరీక్షల నిర్వహణ తీరుపై జిల్లాల వారీగా కలెక్టర్లతో సెక్రటరీ అనిత రామచంద్రన్ సంబంధిత అధికారులతో కమిషన్ సభ్యులతో కలిసి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య జిల్లాలో గ్రూప్–1 పరీక్షల నిర్వహణకై చేసిన ఏర్పాట్లను వివరిస్తూ జిల్లాలో ఈనెల 16వ తేదీన నిర్వహించనున్న గ్రూప్–1 పరీక్షలకు 3410మంది అభ్యర్థులు హాజరవుతున్న దృష్ట్యా 14కేంద్రాలలో అన్ని విధాల ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరించారు.

## విఆర్ఏల సమ్మెకు సంఘీభావం తెలిపిన బిజెపి ఆటో యూనియన్ నాయకులు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ముందు గత 80 రోజుల నుండి విఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మెకు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కుక్కల మహేందర్, ఆటో యూనియన్ జిల్లా నాయకులు రంగు ఆనంద్ గౌడ్ బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కుక్కల మహేందర్ మాట్లాడుతూ... విఆర్ఏలు గత 80 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని, మీ సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పిన మంత్రి కేటిఆర్ కూడా మాట తప్పడం విడ్డూరంగా ఉందని విఆర్ఏలకు జీతాలు లేక వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని విఆర్ఏల జీవితాలతో ప్రభుత్వం ఆడుకోవద్దని సమ్మె కాలంలో కూడా విఆర్ఏలకు జీతాలు చెల్లించాలని అదే విధంగా గ్రామంలో ఏ సమస్య వచ్చినా విఆర్ఏలు సేకరించి సమస్యలను పరిష్కారం చేస్తారని విఆర్ఏలకు న్యాయం చేయాలని వెంటనే ప్రభుత్వం పే స్కేలు వారసత్వ ఉద్యోగాలు, పెన్షన్ స్కీం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## విష్ణు ఇండస్ట్రీస్‌లో విజిలెన్స్ అధికారుల దాడులు

### -2500 లీటర్ల కల్తీ నూనె సీజ్

సైదాపూర్, ప్రభాతవార్త :



సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో విజిలెన్స్ అధికారులు బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కమిషనర్ అదేశాల మేరకు సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలోని విష్ణు ఇండస్ట్రీస్‌లో స్పెషల్ బ్రాంచ్ సిఐ సంతోష్ అధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించగా 2500 లీటర్ల కల్తీ నూనెను సీజ్ చేసినట్లు ఆచన తెలిపారు. సెల్స్‌కు అనుమతులు లేకుండా సన్ ఫ్లవర్ నూనె తయారు చేసి అమ్ముతున్నట్లు విచారణలో తేలిందన్నారు. శాంపిల్స్‌ను సేకరించి ఎఫ్ఎస్ఎల్‌కు పంపినట్లు ఫుడ్ ఇన్స్‌స్పెక్టర్ అనూష తెలిపారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్టు వచ్చిన తర్వాత సంబంధిత యాజమాన్యంపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ దాడుల్లో సైదాపూర్ ఎస్ఐ ఆరోగ్యం, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ చేరాలు, ఎఎస్ఐ విజేందర్‌రావు, నూరుద్దీన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### కిక్కిరిసిన బస్సు తప్పిన ప్రమాదం

వీర్నపల్లి, ప్రభాతవార్త:



వీర్నపల్లి మండల కేంద్రానికి వస్తున్న ఆర్టీసీ బస్సు ప్రయాణికులు, విద్యార్థులతో కిక్కిరిసింది. బుధవారం అడవి పదిర వాగు ఒడ్డును ఎక్కడంలో ఇబ్బంది చోటుచేసుకుంది. దీంతో బస్సులో ఉన్న ప్రయాణికులు బయటకు పరుగులు తీశారు. వెనకనుంచి నెట్టడంతో ముందుకు కదిలడంతో ఊపిరి పీల్చుకున్నారు. సుమారు 150 మందికి పైగా బస్సులో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. పాఠశాల సమయానికి మరో బస్సు సర్వీసును నడిపించాలని నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## మైసమ్మకు మొక్కులు

వీర్నపల్లి, ప్రభాతవార్త:




ముఖ్యమంత్రి మనసు మారి సమస్యలు పరిష్కరించేలా చూడమని వీర్నపల్లి మండలానికి చెందిన వీఆర్ఏలు బుధవారం మైసమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. నిజామాబాదు జిల్లా సిరికొండ మండలం జినిగాల మైసమ్మ ఆలయానికి తరలి వెళ్లారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగాధరి నాంపెల్లి, లక్ష్మిరాజం, పెద్దిరాజు, హన్మాండ్లు, దేవేంద్ర, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలు ఏమైనా తీవ్రవాదులా? నక్సలైట్లా?

### - మండల వీఆర్ఏ జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి

ప్రభాతవార్త, ఇల్లందకుంట :

రాష్ట్ర వీఆర్ఏ జేఏసి పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు చేపట్టిన సమ్మె 80వ రోజుకు చేరుకున్న సందర్భంగా మండల వీఆర్ఏ జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి మాట్లాడుతూ మంగళవారం రాష్ట్ర జేఏసి ఇచ్చిన పిలుపు మేరకు మహిళా వీఆర్ఏలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు ఇందిరాపార్క్ వద్ద శాంతియుత నిరసనలో భాగంగా బతుకమ్మ ఆట ఆడటానికి వెళుతున్న సమయంలో వారిని పోలీసులు ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద అడ్డుకొని అన్యాయంగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడమే కాకుండా వారిని హైదారాబాద్‌లోని వివిధ పోలీస్‌స్టేషన్‌లలో ఉంచి అర్ధరాత్రి వరకు



కూడా విడచిపెట్టక పోవడం ఏంటని, మా మహిళా వీఆర్ఏ సోదరీమణులు ఏమైనా తీవ్రవాదులా? నక్సలైట్లా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు? ఏ ఉద్దేశంతో మహిళా వీఆర్ఏలను అర్ధరాత్రి వరకు పోలీస్‌స్టేషన్‌లో ఉంచారో చెప్పాలని, ఇది ఏరకమైన ప్రజాస్వామ్యమో తెలియజేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసి కోచైర్మన్ పంజాల జనార్ధన్, ప్రధాన కార్య దర్శులు భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారులు దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, సమన్వయకర్తలు భోగం విష్ణువర్ధన్, చదువు విక్రమ్‌రెడ్డి, కనుమల్ల మల్లయ్య, ధార కౌసల్య, ఎమ్‌డి సర్వర్, మాదాసు రమ, గూడెపు కవిత, నేరెళ్ళ అనూష, పర్లపల్లి కనుకయ్య, గుత్తికొండ లింగయ్య, మైలగాని సారయ్య, గుత్తికొండ సంపత్, మీనుగు సదానందం, చింత కొమురయ్య, కర్నె రమేష్, చర్లపల్లి కవిత, పెనుకుల రాయమల్లు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మరణించిన యువకుడిని పరామర్శ

### - బిజెపి జిల్లా నాయకుడు చిలుకమర్రి మదన్‌మోహన్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఇటీవల విధ్యుత్ షాక్‌కు గురై మరణించిన ననుగుల యువకుని కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి,నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌తో మాట్లాడి విధ్యుత్‌శాఖ నుండి వచ్చే నష్టపరిహారాన్ని త్వరగా ఇప్పిస్తామని మాట ఇచ్చిన బిజెపి జిల్లా నాయకుడు చిలుకమర్రి మదన్‌మోహన్.వెంట బిజెపి నాయకులు నక్క జీవన్,కంటే జెశ్వంత్,బాపురపు శేఖర్,హరికిరణ్,బాపురపు గంగన్న,కోయల్కర్ శేఖర్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

### - ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మారుతి

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసి అనేక మంది ప్రాణత్యాగాలతో 5కోట్ల మంది ఆశల మేరకు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసుకున్న తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి వారికి తగినవిధంగా సహకరించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి రామడుగు మారుతీరావు అన్నారు. బుధవారం మంథని విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి ఆధ్వర్యంలో నూతనంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా రామడుగు మారుతి, జిల్లా ప్రధానకార్యదర్శిగా వేలు ్ల ల గట్టయ్య ఎన్నికకావటంతో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పోరాటం చేయటం జరిగిందని దీనిలో



భాగంగా చాలామంది ప్రాణాలను సైతం కొల్పొవటం జరిగిందని మరికొంతమంది జైలుపాలు కావటంజరిగిందన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం సిద్దించి 8 సంవత్సరాలు గడుస్తున్నను తెలంగాణ ఉద్యమకారులకు సరైన గుర్తింపు రావటం లేదన్నారు. తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి వారికి ప్రభుత్వ పెన్షన్ సౌకర్యం కల్పించటంతో పాటు అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లను, అదే విధంగా బస్‌పాసుల సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. జిల్లా ప్రధానకార్యదర్శి వేల్పుల గట్టయ్య మాట్లాడుతూ త తెలంగాణ కోసం ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాటంచేసిన వారిని ప్రభుత్వం గురి ్తంచా లన్నారు. దీనికోసం రాష్ట్ర స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయటం జరిగిందని త్వరలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమేశ్వర దేవాలయం చైర్మన్ రాజమౌళిగౌడ్, ముక్తీశ్వర హమాలిసంఘం అధ్యక్షుడు బాసాని రాజయ్య, రిటైర్డు అధ్యాపకుడు చందుపట్ల సుధాకర్‌రెడ్డి, కొల్లారపు శ్రీనివాస్, భోగోజు శ్రీనివాస్,, తతదితరు/లు పాల్గొన్నారు.

## యువకుని రక్తదానం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కథలాపూర్ మండలంలోని తాండ్రియాల గ్రామానికి చెందిన బిల్లా శారధ యువతికి ఏ-పాజిటివ్ రక్తం అవసరమైంది. విషయం తెలిసిన సేవాదళ్ సభ్యులు, జగిత్యాలకు చెందిన ముద్దం నాగరాజు స్పందించి రక్తదానం చేసి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన యువకుని సేవాదళ్ కార్యదర్శి పుప్పాల నాగరాజు, ఆస్పత్రి సిబ్బంది, రోగి బంధువులు అభినందించారు.

# విద్యార్థులకు మద్యాహ్న బోజనాన్ని శుభ్రంగా అందించండి

## ఇందుర్తి హైస్కూల్‌ను సందర్శించిన జడ్పీటీసీ రవీందర్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జడ్పీటీసీ గీకురు రవీందర్ మద్యాహ్న బోజనాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్ల సౌకర్యాలను కూడా స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని మద్యాహ్న బోజన నిర్వాహకులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. త్వరలో విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రదానోపాధ్యాయులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించి పాఠశాలలో కనీస సౌకర్యాలు మెరుగుపరచడంపై ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తామన్నారు. ఈ విషయంలో విద్యాశాఖకు పలు సూచనలు, సలహాలు చేయాలని జడ్పీటీసీ అన్నారు. మద్యాహ్న బోజన విషయంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి జడ్పీటీసీ మద్యాహ్న బోజనాన్ని తిన్నారు. మూత్రశాలల పనితీరుపై జడ్పీటీసీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అందె స్వరూప, ఉపసర్పంచ్ తోట సతీష్, ఎస్ఎంసీ చైర్మన్ మహ్మద్ ఉస్మాన్ పాషా, వార్డు సభ్యులు చెల్పూరి విష్ణమాచారి, సుదగోని శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మన్‌రావ్ పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణంలో అనుమతి లేని భవన నిర్మాణ కట్టడాలను తొలగించిన "ఎన్ఫోర్స్‌మెంట్ టీం"

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో భవన నిర్మాణ అనుమతులు పొందకుండా నిర్మించిన కట్టడములను, తీసుకున్న భవన నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన (6) కట్టడములను బుధవారం ఎన్ఫోర్స్‌మెంట్ టీం ద్వారా తొలగించడం జరిగింది. కావున పట్టణ ప్రజలు మీరు పొందిన అనుమతి ప్రకారం సెట్‌బ్యాక్‌లు పాటించుకుంటూ భవన నిర్మాణములు చేపట్టగలరు, అదనపు నిర్మాణాలు చేపట్ట కూడదు. పురపాలక సంఘం అనుమతులు లేకుండా ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదు.ఒక వేళ మీరు పురపాలక సంఘం అనుమతి పొందకుండా భవన నిర్మాణాలు చేపట్టిన యెడల,పొందిన అనుమతికి విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన యెడల ఎన్ఫోర్స్‌మెంట్ టీం ద్వారా అట్టి కట్టడంను కూల్చివేయడం జరుగును.అదేవిధంగా రోడ్డును ఆక్రమించి ర్యాంపుల నిర్మాణం,మెట్ల నిర్మాణం చేపట్టకూడదు,నాలపై ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదు.ఒకవేళ నిర్మాణం చేపట్టినట్లయితే తెలంగాణ మున్సిపాలిటీ యాక్ట్-2019 ప్రకారం చర్యలు తీసుకొనబడును.

## కరెంట్‌షాక్‌కు గుర్రై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన బిజెపి నాయకులు డా.ఎడమల శైలేంధర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఇసాక్ అల్లిపూర్ గ్రామ శివారులో వ్యవసాయ పొలం వద్ద ఓ రైతుకు చెందిన కరెంట్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్‌షాక్ తగలడంతో పరిస్థితి విషమంగా ఉందని గాంధీ ఆసుపత్రి బర్నింగ్ వార్డ్‌కు తరలించగా అతని రెండు చేతులకు తీవ్ర గాయాలు అయినవి.ఒక చేతికి ఇన్ఫెక్షన్ ఎక్కువ కావడంతో చేతిని తొలగించవలసి వచ్చింది.ఆ యువకుడిని పరామర్శించి మనోధైర్యం నింపి, అతని కుటుంబ సభ్యులను ఓదార్చి,కొంత ఆర్థికసాయం అందించి వారిని ఆదుకుంటా అని బరోసా కల్పించిన జగిత్యాల నియోజకవర్గ బిజెపి నాయకులు డా.ఎడమల శైలేందర్ రెడ్డి.

## మిషన్ భగీరథ పైపులు పగిలి నీరు వృధాగా ప్రవాహం

### మిషన్ భగీరథ నిత్య, నిరంతర లీకేజీలతో ఇబ్బందులు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలో మిషన్ భగీరథ పనితీరుపై నిత్యం ఏదో ఓచోట ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. సమస్యను పరిష్కరించే విషయంలో సదరు శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలో విఫలం అవుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. గడిచిన రెండు రోజుల కిందట సుందరగిరి-చిగురుమామిడి గ్రామాల మధ్యలో ప్రధాన రహదారి పక్కన్నే మిషన్ భగీరథ పైపు పగిలి రోడ్డుపై నీరు ప్రవహించింది. దాదాపు నాలుగు గంటల పాటు నీరు వృధాగా పోయింది. ఇలా చెప్పుకుంటూ పోతే చిగురుమామిడి, సుందరగిరి గ్రామాల్లో నిత్యం మిషన్ భగీరథ లీకేజీలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. ఇక సమస్య ఉన్న కొన్ని చోట్ల తవ్వకాలు జరిపి, వాటిని పూడ్చకుండా అలానే వదిలివేస్తున్నారు. రోడ్డును సైతం పగులగొట్టి దాన్ని మరామ్మత్తు చేయకుండా వదిలి వేయడం వలన దానిపై నుండి వాహనదారులు వెళ్ళేక్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, కొన్ని గ్రామాల్లో అయితే నిత్య, నిరంతర భగీరథ లీకేజీలతో సతమతమవుతున్న ప్రజల సమస్యలు పట్టించుకోకుండా వదిలి వేస్తున్నారని మండల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సదరు శాఖ అధికారులు సమస్య ఉన్న చోట తక్షణమే స్పందించి మరామ్మత్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## అప్పాల శంకర్‌ను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల తాటిపల్లి గ్రామానికి చెందిన అప్పాల శంకర్ వెన్నుముక సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి సంబంధిత వైద్యులను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.





## బాధిత కుటుంభానికి చేయూత

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని దోమలకుంట గ్రామానికి చెందిన బత్తిని సంతోష్ గత వారం రోజుల క్రితం ఫిట్స్ వచ్చి పశువుల నీటి సంపులో పడి మృతి చెందాడు. సంతోష్ తల్లి వికలాంగురాలు, రెక్కాడితేనే గాని డొక్కాడాని పేద కుటుంబం. దోమలకుంట గ్రామానికి చెందిన ట్రాక్టర్స్ యూనియన్ తరుపున రూ.70 వేయిల వంద రూపాయాలను మృతుని తల్లి లక్ష్మీ నర్సవ్వకు బుధవారం యూనియన్ సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంభానికి చేయూత నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో టిఆర్ఎస్ నాయకుల ప్రచారం

పెగడపల్లి - ప్రభాతవార్త :

మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా జగిత్యాల



జిల్లా ధర్మపురి నియోజకవర్గం పెగడపల్లి మండల టిఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం బుధవారం మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటి 6 వార్డులో కౌన్సిలర్ కొన్‌రెడ్డి యాదయ్యతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, రాష్ట్ర నాయకులు ఇరుగురాల ఆనందం, మాజీ మండల ఉపాధ్యక్షులు మాదారపు కర్ణాకర్ రావు, సర్పంచ్ ఉప్పులంచ లక్ష్మన్, తాజా మాజీ మార్కెట్ డైరెక్టర్లు వెల్మ సత్యనారయణ రెడ్డి, గోలి సంజీవరెడ్డి, నాయకులు ఉమ్మెంతుల భాస్కర్‌రెడ్డి, బాలసాని శ్రీనివాస్, బోగ లక్ష్మీనారయణ పాల్గొన్నారు.

## మన్నెంపల్లి నూతన గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులుగా సదగోని వేణు మాధవ్ గౌడ్

తిమ్మాపూర్, ప్రభాతవార్త :



తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో బుధవారం గీతపారిశ్రామిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు సుధగోని వేణు మాధవ్‌గౌడ్, ఉపాధ్యక్షులు కొయ్యడ సమ్మయ్యగౌడ్, సెక్రటరీ బుర్ర శ్రీనివాస్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు రావుల సంపత్, బుర్ర నర్సయ్య, సుధగోని తిరుపతి, మాచర్ల పర్షరాములు, అనగోని సంపత్, సుదగొని శ్రీనివాస్‌గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సుదగోని వేణుమాధవ్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధికి అందరి సహాయసహకారాలతో ముందుకు వెళ్తామని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు పాల్గొన్నారు.



## జగిత్యాల జిల్లా బీసి నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి శిక్షణ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లాలోని యువతకు మార్కెటింగ్,రిటైల్ అమ్మకాలు,ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్,రిఫ్రీజిరేటర్,ఏసి రిపేర్ కోర్స్‌లలో సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించే ఉచిత ఉపాధి శిక్షణ కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా బిసి సంక్షేమశాఖ అధికారి ఎస్.సాయిబాబా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఐసిఐసిఐ అకాడమీ స్కిల్ నాంపల్లి హైదరాబాద్ నందు ఈ నెల 23లోగా ధరఖాస్తు చేసుకోవాలి.ఇంకా ధరఖాస్తు చేసుకున్నా అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు భోజన వసతి కల్పించబడును.వివరాలకు 9912111129.,9989289569 లను సంప్రదించండి.

## కాంగ్రెస్ పార్టీ ఓబిసి మంథని కార్యదర్శిగా రామూర్తి

*మంథని - ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ మంథని పట్టణ ఓబిసి ప్రధాన కార్యదర్శిగా కందుకూరి రామూర్తిని నియమించినట్లు పట్టణ అధ్యక్షుడు బండారి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఓబిసి పట్టణ కమిటిని నియమించినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యక్షులుగా ఊరగొండ గణేష్, కార్యదర్శిగా గుండేటి రాజశేఖర్‌ను నియమించామని ఆయన తెలిపారు. తమ నియామాకానికి కృషిచేసిన బిసిసెల్ డివిజన్ అద్యక్షుడ గొటికార్ కిషన్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మండల అద్యక్షుడు సెగ్గెం రాజేశ్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా ఆహార భద్రత దినోత్సవం

*కోనరావుపేట,ప్రభాతవార్త*



కోనరావుపేట మండలం నిజామాబాద్, నిమ్మపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో జాతీయ ఆహార భద్రత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. బుధవార అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎల్ఎంఎస్‌సీ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి, అందులో కేంద్రం ద్వారా తల్లులకు అందించే పౌష్టికాహారం, బియ్యం, పప్పు, పాలు,గుడ్లు, నూనె,మురుకులు, వాటి నాణ్యత గురించి అవగహన కల్పించారు. అంతేకుకుండా పిల్లలకు, గర్భిణులకు,బాలింతలకు అందే పోషకాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఐ. విజయలక్ష్మి, సూర్యకళ,బి.విజయలక్ష్మి,దప్పుల జ్యోతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు ఎడ్ల నాగలికై బిజెపి నేత విరాళం

*బుగ్గారం,ప్రభాతవార్త :*



ము న్నూరు కాపుల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో నిర్మించనున్న రైతు ఎడ్లు నాగలి విగ్రహాల నిర్మాణానికై మండల బిజెపి అధ్యక్షులు మెదవేణి శ్రీధర్ తనవంతుగా రూ.5016 విరాళాన్ని అందించారు. బుధ వారం విగ్రహాల నిర్మాణ విషయం తెలియగానే నేరుగా సంఘ నాయకుల వద్దకు వెళ్లిన శ్రీధర్ తనవంతుగా రూ.5016 నగదు విరాళాన్ని అందించారు.దేశానికి వెన్నెముక రైతన్న అని ఆ రైతుకు వెన్ను,దన్ను,ఎడ్లు,నాగలి అని శ్రీధర్ అన్నారు.ఆయన వెంట బిజెపి ముఖ్య నాయకులు గొండ వెంకటేష్,మందపల్లి శ్రీనివాస్,మేకల పితంబర్,పంచిత లక్ష్మణ్,కప్పల అనిల్,బొద్దుల సంజు,బంక రాము,అక్కల రమణ,విలాసాగర్,పోచరాజు,వర్కపురం సతీష్,కొండ రంజిత్‌తో పాటు మున్నూరుకాపు పెద్దలు తదితరులు ఉన్నారు.

## గల్ఫ్ కార్మికుడు సంతోష్‌కు ఆర్థికసాయం

### అందించిన సర్పంచ్, ఎన్నారై గ్రూప్ సభ్యులు

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇబ్రహీంనగర్ గ్రామానికి చెందిన నాగుల సంతోష్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లినచోట ప్రమాదంలో రెండు కాళ్లు ఫ్యాక్చర్ కావడం వలన ఇంటికి తిరిగి వచ్చినాడు.అతనికి ఆసుప్రతి ఖర్చుల నిమిత్తం గల్ఫ్ కార్మికుల మన శ్రీరాములపల్లె ఎన్నారై గ్రూప్ సభ్యులు అందరూ కలిసి రూ.40 వేలు ఆర్థికసాయంగా అందించారు.అదేవిధంగా గ్రామసర్పంచ్ నేరెళ్ల గంగారెడ్డి విషయం తెలిసిన వెంటనే వెళ్లి పరామర్శించి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందించారు.ఇట్టి సహాయాన్ని అందించిన గల్ఫ్ కార్మికుల ఎన్నారై గ్రూప్ సభ్యులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శనిగరం మల్లేషం,ఎంపిసి వైస్ చైర్మన్ బోయపోతు గంగాధర్,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నిమ్మల జలపతి రెడ్డి,గడ్డం రాజేంధర్‌రెడ్డి,సల్లూరి శోభన్‌గౌడ్,నోముల స్వామిరెడ్డి,దాసరి పెద్ద రాజన్న గౌడ్,గడ్డం మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో ప్రవేశం కొరకు మూడవదఫా అడ్మిషన్లు ప్రారంభం

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

ఇంజనీరింగ్,నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్స్ శిక్షణ పొందేందుకు తెలంగాణ రాష్ట్రంలోని గవర్నమెంట్,ప్రైవేటు ఐటిఐలలో మూడవదఫా అడ్మిషన్లకు గడువు తేదీః13-10-2022 నుండి 17-10-2022 వరకు ఉంటుందని జగిత్యాల ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ యస్.కవిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున అర్హులైన అభ్యర్థులు సంబంధిత ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని,మొదటి,రెండవదఫా సీటు రాని వాళ్లు తిరిగి వెబ్‌ఆప్షన్స్ పెట్టుకోవాలని తెలిపారు.అర్హులైన అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ యస్.కవిత తెలిపారు.

## సెస్ లైన్ ఇన్‌స్పెక్టర్ రామస్వామికి సన్మానం

*కోనరావుపేట,ప్రభాతవార్త*



కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో సెస్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన కురుకుంట్ల రామస్వామికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రామస్వామికి సర్పంచ్ అనుపాటి భారతి,ఎంపీటీసీ లక్ష్మిలు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ అనుపాటి భారతి మాట్లాడుతూ 1968లో అసిస్టెంట్ హెల్పర్‌గా విధులు నిర్వహించి, తన ప్రతిభ ఆధారంగా లైన్ ఇన్‌స్పెక్టర్ స్థాయికి ఎదగడం, ఇదే గ్రామానికి చెందినవాడిగా రామస్వామి నిలువడం గర్వంగా ఉందన్నారు. ఇలాంటి మరిన్ని పదవులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవరాజు,టీఆర్ఎస్ నాయకుడు అనుపాటి బాపురెడ్డి, వార్డు సభ్యులు మల్లారెడ్డి, అంజి,వనిత,మల్లీశ్వరి,సత్తవ్వ, ఆశ వర్కలు,స్థానికులు పాల్గొన్నారు.

## బాడీ ఫ్రీజర్ అందజేత

*కోరుట్ల, ప్రభాతవార్త*



వాసవీ క్లబ్ గవర్నర్ విజిట్‌లో భాగంగా వాసవీ క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో పట్టణ ంలో మృతి చెందిన మృతదేహాలను భద్రంచేందుకు గానూ బాడీ ఫ్రీజర్‌ను బుధవారం అందజేశారు. ఈ ఫ్రీజర్‌ను కొత్త సురేష్-స్వరూప, ఎలిమిల్ల రాంనారాయణ-సూర్యకుమారీ, రేగొండ అశోక్-విజయ, కొత్త సుధీర్-కవిత, కిషణ్- వకుళ, పవన్-వాణిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కొత్త సునీల్, ప్రధాన కార్యదర్శి రేగొండ శిరీష, కోశాధికారి బాశెట్టి చైతన్యబాబు, రావికంటి పవన్, అలిమిల్ల మనోజ్, మానుక ప్రసాద్, కమతల విజయ్, గవర్నర్ శ్రీనివాస్, జితేందర్, మోటూరి ప్రవీణ్, కొత్త సురేష్, అల్లాడి ప్రవీణ్, రాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## గల్ఫ్‌లో మరణించిన వ్యక్తి కుటుంబాన్ని పరామార్శించిన మేడిపల్లి సత్యం

*ప్రభాతవార్త,గంగాధర*



గంగాధర మండలం నాగిరెడ్డిపూర్‌గ్రామం మోగిలిపాలెం శంకరయ్య గల్ఫ్‌లో మరణించగా అతని కుటుంబాన్ని కాంగ్రేస్‌పార్టి చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జి మేడిపల్లి సత్యం బుధవారం పరామర్శించారు. మృతుడు గత కొన్ని సంవత్సరాలుగా విదేశాలకు వెళ్తు వస్తున్నాడు. దీనిలో బాగంగా దసరా పండుగకు ఈమధ్యనే వచ్చి మళ్ళి వెళ్లి పోయి రెండు రోజులకు గుండెపోటుతో విదేశంలో మరణించగా కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు. మరణించిన వ్యక్తి భౌతికకాయాన్ని స్వదేశానికి రప్పించడానికి అధికారులతో మాట్లాడుతానని మేడిపల్లి సత్యం కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈయన వెంట కాంగ్రేస్‌పార్టి మండలాధ్యక్షులు పురుమల్ల మనోహర్,ముచ్చె శంకరయ్య,మల్లేశం,అజేయ్,శ్రీనివాస్,మల్లయ్య తోట కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## పేదింటి అమ్మాయికి ఆర్థిక సహాయం

*కొడిమ్యాల ప్రభాత వార్త:*



కొండాపూర్ పరిధిలోని బొల్లం చెరువు గ్రామంలో బోదాస్ నర్సవ్వ, కనకయ్యల కూతురు వివాహానికి హాజరైన గ్రామ సర్పంచ్ సామంతుల ప్రభాకర్ నూతన వధూవరులను ఆశీర్వదించి తల్లిదండ్రులు నిరుపేదలు కావడంతో వారికి సహాయంగా 5016 రూపాయలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కోలాపురం రమేష్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చెల్ల లక్ష్మన్,వార్డు మెంబర్లు కొమిరె లక్ష్మన్, సంపంగి లక్ష్మి, కోఆప్షన్ మెంబర్ పెద్ద రాములు, కార్యదర్శి మమత, రైతు సమితి అధ్యక్షులు చల్ల శ్రీనివాస్, కారోబార్ సంతోష్, బొడ్డు ప్రవీన్, గుండు అనిల్ మరియు కుల పెద్ద మనుషులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ

*జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :*



మత్స్యకారులకు 100 శాతం సబ్సిడీ చేపల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని జగిత్యాల ఫ్యాక్స్ చైర్మన్ పత్తిరెడ్డి మహి పాల్‌రెడ్డి అన్నారు. బుధ వారం జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి గ్రామా నికి 21 వేల చేపపిల్లలను ప్రభుత్వం అందించిదని మోరపల్లి గ్రామ సర్పంచ్ బొల్లే సత్తమ్మ గంగారం పంపిణీ చేశారు.దీంతో మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మ్యాడవేని రామ్మోహన్,సొసైటీ మెంబర్లు జంగిలి స్వామి,నారవేని భరత్,తునికి సజన్,గ్రామస్తులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

## అసత్యపు ఆరోపణలు ప్రజలు నమ్మరు

### -వ్యక్తి గత కారణాలతోనే ఉపసర్పంచ్ రాజీనామ

### -శివంగాళపల్లి సర్పంచ్ సురేష్‌యాదవ్

కోనరావుపేట,ప్రభాతవార్త



ఉపసర్పంచ్ బాబాయి చేసిన ఆసత్యాపు ఆరోపణలు ప్రజలు నమ్మెపరిస్థితిలో లేరని సర్పంచ్ సురేష్‌యాదవ్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం శివంగాళపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సర్పంచ్ సురేష్‌యాదవ్ మాట్లాడుతూ ఉపసర్పంచ్ బెజగం బాబాయి వ్యక్తి గత కారణాలతో రాజీనామ చేసి, తన పై బురద జల్లడం సరికాదన్నారు. అదేవిధంగా గ్రామంలో తలెపెట్టిన పలు అభివృద్ధికి పూర్తి స్థాయిలో ఉపసర్పంచ్ సహకరించిందనీ, ఆమె తాను ఎలాంటి సంతకాలు పెట్టాలని ఇబ్బందులకు గురి చేయలేదన్నారు. అంతేకాకుండా గ్రామంలో తాను చేపట్టిన అభివృద్ధి పనుల్లో అవకతవకలు పాల్పడితే, జిల్లా అధికారులతో విచారణ చేపట్టి తన పై తగు చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. అంతేకాని రాజకీయ లబ్ధికోసం తన పై లేని పోని ఆరోపణలు చేసి ఆబాసపాలు కావద్దన్నారు. ఇలాంటి అసత్యపు అరోపణలు మాని గ్రామాభివృద్ధిలో సహకరించాలనీ ఆయన కోరారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులతో పాటు యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన వంకాయల రాకేష్ ఇటీవల మలేషియాలో మృతి చెందగా, బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. గ్రామానికి చెందిన వంకాల శ్రీనివాస్-బాలక్ష్మికి చెందిన రాకేష్‌కు మలేషియాకు పంపించేందుకు రూ.10 లక్షలు అప్పులు చేసి పంపించిన 20 రోజులకే అనుమానాస్పదంగా మృతి చెందాడు. దీంతో నిరుపేద కుటుంబం కావడంతో నెక్సా హోమ్స్ కంపెనీతో పాటు తోటి పనివాళ్లు ముందుకు వచ్చి రూ. లక్ష వరకు చందాలు పోగు చేసి, బుధవారం కొండాపూర్ బాధితుని ఇంటికి వచ్చి చెక్కును అందజేశారు. రాకేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని సురేందర్, దీలిప్, రాజేశ్, బాబు, యోన, దినకర్, అరవింద్‌లు హామీ ఇచ్చారు.

## గిరిజన యువతకు పరిశ్రమలు స్థాపించుట కొరకు ఉచిత శిక్షణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిఎం ఎస్టీ ఇంటర్ షిఫ్ ఇన్నోవేషన్ పథకం కింద గిరిజన యువతకు పరిశ్రమలు స్థాపించుట కొరకు ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ హైదరాబాద్ వారిచే ఉచితంగా శిక్షణ పొందుటకు ధరఖాస్తులు చేసుకోవాలని జగిత్యాల జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఎం.గంగారాం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో సామార్థ్యాల పెంపుదలకు, పరిశ్రమలు, వ్యాపారాల ఏర్పాటుకు ఆర్థికసాయం అందిం చేందుకు ఆన్లైన్ ధరఖాస్తులు కోరుతున్నామని, ఆసక్తి గల గిరిజన అభ్యర్థులు ఈ నెల 31వ తేదీలోపు సంభందిత వెబ్‌సైట్ నందు ధరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థులను కోరినారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మాడుగుల కవిత నిరంజన్‌రెడ్డి, తమ్ముడి భార్య మాడుగుల జ్యోతి అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మహేశ్వరం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ముస్లిం స్మశాన వాటికలో

## పిచ్చి మొక్కలు తొలగించాలి

### -మైనార్టీ నాయకులు పాషా

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని ముస్లిం స్మశాన వాటికలో పెరిగిన పిచ్చి మొక్కలు తొలగించి సౌకర్యాలు కల్పించాలని ముస్లిం మైనార్టీ నాయకులు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా మున్సిపల్ ఆధికారులను కోరారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, ఇంచార్జి సానిటరి ఇంచార్జి అక్షయ్‌కుమార్‌లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు పెరగడం ద్వారా ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, స్మశాన వాటికలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి విష జ్వరాలు వ్యాప్తి చెందుతున్నందున బ్లీచింగ్, ఫినాయిల్‌తో పరిసరాలను పరిశుభ్రం చేయాలని, వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఆసిఫ్, సయ్యద్ సాహిద్, మహ్మద్ సిరాజ్, ముజ్జు, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు టిఆర్ఎస్ నాయకులు ప్రచారం

ఎలిగేడు,ప్రభాతవార్త :



మునుగోడు ఉప ఎన్నికల ప్రచారం కోసం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని ఎలిగేడు మండల టిఆర్ఎస్ నాయకులు పొన్నాల అనిల్‌కుమార్, సుల్తానాబాద్ మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ తిప్పారపు దయాకర్, రవి, ఐలయ్య, తిరుపతి, బొట్టు జగన్, ఉపసర్పంచ్ పెద్దలు ఇంటింటికి తిరిగి టిఆర్ఎస్‌కు ఓటేయాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.

### జిల్లాలో ఉపాధ్యాయుల మెడికల్ రియంబర్స్మెంట్

## బిల్లులు వెంటనే మంజూరు చేయాలి

### - టిఎస్‌యూటిఎఫ్ డిమాండ్

ఎలిగేడు,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా పెద్దపల్లి జిల్లాలో మాత్రమే ఉపాధ్యాయుల వందలాది మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు కొనినెలలుగా మంజూరు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా ఆపుతున్నారు. ట్రెజరీ అధికారులను ప్రశ్నించగా రాష్ట్ర మెడికల్ బోర్డు నుంచి ఒరిజినింక్ సైన్డ్ కాపీ ప్రొసీడింగ్ కావాలని అంటున్నారు. మెడికల్ బిల్లులు మెడికల్ బోర్డు ఆమోదం తర్వాత డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కి పంపించబడిన తర్వాత ఒరిజినల్ ఇంకు సైడ్ కాపీని దగ్గర ఉంచుకొని జిరాక్స్ కాపీని జత చేసి మెడికల్ బిల్లుతో పాటు డీఎస్సీ ఆమోదించిన ఒరిజినల్ ప్రొసీడింగ్‌ని కాపీని జత చేసి పంపుతున్నారు. ఇదే పద్ధతిన డీఎస్సీ ఒరిజినల్ ప్రొసీడింగ్ కాపీతో ట్రెజరీ అధికారులు ఇప్పటివరకు బిల్లులు మంజూరు చేశారు. ఈ విషయమై డీఎస్సీ కార్యాలయంలో సంప్రదించగా అన్ని జిల్లాలకు ఇదే విధంగా పంపుచున్నామని తెలియజేశారు. వేరే జిల్లాలలో లేని అభ్యంతరం మరి పెద్దపల్లి జిల్లాలోని ట్రెజరీ అధికారులకు ఎందుకో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కావున జిల్లాలోని ట్రెజరీ అధికారులు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులన్నీ వెంటనే సాంక్షన్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా శాఖ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో జిల్లా ట్రెజరీ కార్యాలయం మందు ధర్నా కార్యక్రమం అధ్యక్షులు కాంపల్లి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ నిర్వహిస్తామని తెలియజేస్తున్నాం.

### రైతు కుటుంబాలను పరామర్శించిన

## కొమొరెడ్డి కరం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామంలో మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు కుమారుడు కొమొరెడ్డి కరం బుధవారం రైతు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఓంకార్ లింగారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే పలువురు రైతు కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే మైనార్టీ నాయకులతో మాట్లాడగా పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకరాగా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అంతకుముందు గోధూర్ గ్రామంలోని యువ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోటగిరి సుధాకర్, బండి ముత్యాలు, కోటగిరి సిద్దార్థ, వంగ శ్రీనివాస్ యాదవ్, గోధూర్ మురళి, మహేష్, రాజేష్, ప్రవీన్, మురళి, రజినికాంత్, ఓంకార్ రాములు, బండి విజయ్, రవి, రాజు, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో మల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా మునుగోడులో



మల్లాపూర్ కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ద్రోహం చేసిన కొమొరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మునుగోడులో కాంగ్రెస్ గెలుపు తథ్యమని కాంగ్రెస్ పార్టీ వల్ల రాజగోపాల్‌రెడ్డి ఎన్నో పదవులు అనుభవించి పార్టీ కష్టకాలంలో ఉండగా రాజీనామా చేసి తల్లిలాంటి సోనియాగాంధీకి ద్రోహం చేశారాని కాంగ్రెస్ కార్యకర్తలను మోసం చేశారాని ఆరోపించారు. నాయకులు స్వార్థ రాజకీయాలతో ఇతర పార్టీలోకి వెళ్ళిన కాంగ్రెస్‌కు వచ్చే నష్టం లేదని పార్టీ కోసం ప్రాణాలు ఇచ్చే లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలున్నారాని తెలిపారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పిసిసి సభ్యులు ఎలాల జలపతిరెడ్డి, నాయకులు, కార్యకర్తలున్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ వారిని ఆర్థిక స్వావలంబన సాధించేందుకు రుణాలను అందిస్తుందని ఎలిగేడు వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్ సర్పంచి సింధుజలు అన్నారు. బుధవారం ఎలిగేడు మండల కేంద్రంలో నూతన జీవనోపాదుల కింద పేపర్ ప్లేట్ తయారీ యూనిట్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్, సర్పంచి సింధుజలు మాట్లాడుతూ మహిళలు ఆర్థిక అభివృద్ధి కోసం గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా కావేరి మహిళా సంఘం సభ్యురాలు గడ్డం రుచిత యూనిట్ను సంక్రమంగా నడిపి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సుధాకర్, సిసి ఆనంద్, రేఖ, మండల సమైక్య అధ్యక్షురాలు ఎం రేణుక, వివో అధ్యక్షురాలు రాజేశ్వరి, కౌసల్య, మమతలతో పాటు స్వశక్తి సంఘం సభ్యులు, ఎలిగేడు ఉపసర్పంచ్ కే.వెంకటేశ్వరరావు, నాయకులు బూర్ల సత్యం లు పాల్గొన్నారు.

## ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ

ముస్తాబాద్, ప్రభాతవార్త




మండల కేంద్రంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం లబ్ధిదారులకు భారతీయ జనతా పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బాద నరేష్ ఆధ్వర్యంలో సరోజన ఇండియన్ ఎల్పీజి గ్యాస్ ఏజెన్సీ సమీపంలో వంటగ్యాస్ సిలిండర్లను పంపిణి చేశారు. చీకోడు గ్రామానికి చెందిన పోగుల లక్ష్మి, నామాపూర్ గ్రామానికి చెందిన పాశం మంజుల, కొండం యశోద, మౌనిక, నలుగురు లబ్దిదారులకు పంపిణి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నామాపూర్ బీజెపి గ్రామశాఖ అధ్యక్షుడు మద్దికుంట వెంకటేష్, నిమ్మల గోపాల్, వంశీ, రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

## చందుర్తిలో కళాకారుల సమావేశం

చందుర్తి, ప్రభాతవార్త



చందుర్తి మండల కేంద్రంలోని పురగిరి క్షత్రియ పెరిక సంఘం భవనంలో బుధవారం చందుర్తి మండల కళాకారుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల సాంస్కృతిక సంఘం అధ్యక్షులు ఎల్ల పోశెట్టి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వంలో అసలైన కళాకారులకు తీరని అన్యాయం జరిగిందని, కొంతమంది మాత్రమే ప్రభుత్వం ద్వారా గుర్తింపబడి లబ్ధిపొందుతున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని ప్రతిఒక్క కళాకారున్ని గుర్తించి కళాకారులకు సంక్షేమ పథకాలు ప్రకటించాలన్నారు. కళాకారుల హక్కుల సాధనలో భాగంలో జిల్లాలో ప్రతి మండలం నుండి నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా చందుర్తి మండల కళాకారుల సంఘం అధ్యక్షులుగా దొంగరి లక్ష్మీరాజం, గౌరవ అధ్యక్షులుగా లింగాల రెడ్డి, ఉపాధ్యక్షులుగా పుల్కం లచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా దేవుడు మల్లేశం, కోశాధికారిగా దేవారెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు.

## యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త



భరణి నక్షత్రం సందర్భంగా ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన యమధర్మరాజు ఆలయంలో బుధవారం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో అర్చకులు స్వామివారికి రుద్రాభిషేకం, మన్యసూక్తం, ఆయుష్య సూక్తంతో అభిషేకం నిర్వహించారు. అలాగే హారతి మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యమధర్మరాజుతో పాటు లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరిండెంట్ కిరణ్, దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## నర్సింగాపూర్‌లో పశువైద్య శిబిరం

చందుర్తి, ప్రభాతవార్త



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో బుధవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పశువైద్య శిబిరాన్ని ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ ప్రారంభించారు. ఆవులు, ఎద్దులలో వచ్చే ముద్ద చర్మవ్యాధి(లంపి స్కిన్ వ్యాధి) నివారణ కోసం మొత్తం 115 పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపల్లి గంగాధర్, పశువైద్యాధికారి నితిన్‌కుమార్, పశువైద్య సిబ్బంది బాలకృష్ణ, అజయ్, పాడి రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అడ్డుపడుతున్న కాంగ్రెస్ నాయకులు

### -టిఆర్ఎస్ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు అనవసర ఆరోపణలు చేస్తున్నారని టిఆర్ఎస్ (బిఆర్ఎస్) పార్టీ మండల అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన చొప్పదండి మున్సిపాలిటి అభివృద్ధికి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ 70 కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తుంటే కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడటం లేదన్నారు. పట్టణంలో నిర్మాణం చేపట్టె సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులను అపివేయమనడం వారి అవివేకమేనని అన్నారు. చొప్పదండి నియోజక వర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పై అనవసరపు విమర్శలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అభివృద్ధి పనులకు అడ్డం పడితే ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, మున్సిపల్‌వైస్‌చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, కౌన్సిలర్లు మాడూరి శ్రీనివాస్, నలుమాచు జ్యోతి రామకృష్ణ, టిఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నెరుమట్ల మల్లేశం, చీకట్ల రాజశేఖర్, బందారపు అజయ్‌కుమార్, కల్లెం సదాశివరెడ్డి, తోడేటి డేవిడ్, గడ్డం చుక్కారెడ్డి, చీకట్ల లచ్చయ్య పాల్గొన్నారు.

## మునుగోడులో గోపాల్‌రావు ప్రచారం

ముస్తాబాద్, ప్రభాతవార్త



మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ముస్తాబాద్ మండల నాయకులు, సిరిసిల్ల నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి కల్వకుంట్ల గోపాల్‌రావు, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా గట్టుప్పల్ మండలంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీఆర్ ప్రజలతో మమేకమై కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల గురించి ప్రతి ఓటరుకు ఓపికతో వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించామని మునుగోడు నియోజకవర్గంలో భారీ మెజారిటీతో ప్రభాకర్‌రెడ్డిని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### - భారతీయ కిసాన్ సంగ్ నేతలు తహశీల్దార్‌కు వినతి

ముస్తాబాద్, ప్రభాతవార్త



మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటును త్వరగా చేయాలని భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ సురేశ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిపంట రైతులకు చేతికొస్తున్న తరుణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేసి రైతులు ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోకుండా ఆదుకోవాలని, రైతులు తూకం వేసిన వెంటనే హమాలీ డబ్బులు ప్రభుత్వం చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొండం రాజిరెడ్డి, జంగిటి బాలరాజు, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలో రైతు వేదికలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వ్యవసాయశాఖ విస్తర్ణ అధికారి ప్రసన్నకుమార్, ఉద్యానవనశాఖ ఫీల్డ్ ఆఫీసర్ ఎండి జకియోద్దిన్ మాట్లాడుతూ రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు చేయాలనుకునే వారు దరఖాస్తు ఫారంతో పాటు భూమి పాసుబుక్, బ్యాంకు పాస్‌బుక్, వ్యవసాయ అధికారి కార్యాలయం చొప్పదండిలో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిరంజీవి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## కళాశాల ఎదుట ఏబీవీపీ రాస్తారోకో...

### - విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

గంభీరావుపేట, ప్రభాతవార్త



గంభీరావుపేట ఏబీవీపీ మండలశాఖ ఆధ్వర్యంలో బుధవారం ఇంటర్ కళాశాల ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కేజీ టు పీజీకి తరలించి పక్కా భవనాలు నిర్మించాలని, అలాగే డిగ్రీ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టి మౌళిక వసతులు కల్పించలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో త్రాగునీరు, టాయిలెట్స్, ల్యాబ్ సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే లింగన్నపేట గంభీరావుపేట, ముస్తాబాద్ సిద్ధిపేట అనేక గ్రామాలను కలిపే లింగన్నపేట గంభీరావుపేట మధ్యలో ఉన్న వాగుపై బ్రిడ్జి నిర్మించాలని, వర్షాకాలంలో వరద వల్ల బ్రిడ్జి మునిగి విద్యార్థులకు ప్రజలకు రాకపోకలు బంద్ కావడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులు తమ చదువులకు దూరం అవ్వాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే లింగన్నపేట బ్రిడ్జి నిర్మించాలని లేనియెడల మంత్రి కేటిఆర్‌ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అక్కెం నాగరాజు, మండల కన్వీనర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొండ్లె తిరుపతి, ముస్తాబాద్ మండల కన్వీనర్ ప్రకాష్ నాయక్, ప్రశాంత్, రాజ్ కుమార్, రమేష్, సాయి, వంశీ, నవీన్, దేవేందర్ పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతు నొక్కుతున్న ప్రభుత్వం

- అవినీతి బయటపడుతుందని ఆర్‌టిఐని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం
- సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం
- కాంగ్రెస్ పాలన పారదర్శకత్వం నిదర్శనమే ఆర్టీఐ చట్టం అమలు
- జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నించే గొంతు నొక్కుతోందని,ప్రభుత్వ అవినీతి బయటపడుతుందని భయంతో సమాచార హక్కు చట్టాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్ రెడ్డి అన్నారు.ప్రభుత్వ పాలన పారదర్శకంగా అందించేందుకు సామాన్య ప్రజలకు ప్రశ్నించే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని అన్నారు.యూపిఏ ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని అమల్లోకి తెచ్చిన రోజున పురస్కరించుకొని బుధవారం సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.సోనియా గాంధీ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన పాలన అందించేందుకు ప్రవేశపెట్టిన సమాచార హక్కు చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి విమర్శించారు.ప్రభుత్వ అవినీతి బయటపడుతుందనే భయంతో సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు సీఎం కెసిఆర్ ప్రత్యేకమైన జీవో తీసుకువచ్చారని గుర్తు చేశారు.సమాచార హక్కు చట్టం కమిషన్‌ను పూర్తిస్థాయిలో సభ్యులు లేకపోవడంతో నియమించడం లేదని,దీంతో లక్షల్లో ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు.సమాచారం అడిగిన వారిపై కేసులతో ప్రభుత్వం అవినీతిని బయట పెట్టేందుకు సమాచార హక్కు చట్టం కింద సమాచారం అడిగిన వారిపై కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని



ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం అవినీతిని ప్రశ్నించే సామాన్యుల గొంతు నొక్కుతోందని అన్నారు.ప్రభుత్వ పథకాల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికి తీసేందుకు సామాన్య ప్రజలకు కాంగ్రెస్ అందించిన పాశుపాతాశ్రం సమాచార హక్కు చట్టం అని అన్నారు.

కాంగ్రెస్ పారదర్శక పాలనకు నిదర్శనమే ఆర్టీఐ అమలు....

కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన పాలనకు నిదర్శనమే సమాచార హక్కు చట్టాన్ని తీసుకురావడమని విజయలక్ష్మి అన్నారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి అందాయని,పారదర్శకమైన పాలన సాగిందని అన్నారు.రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని,సమాచార హక్కు చట్టం కింద వివరాలు అడిగే వారిని బెదిరింపులకు పాల్పడుతూ,కేసులు పెడదామంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విజయలక్ష్మి విమర్శించారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,టౌన్ ప్రెసిడెంట్ కొత్త మోహన్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కండ్లపల్లి దుర్గయ్య,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సిరాజుద్దీన్ మన్సూర్,టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు నేహాల్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్,కోర్టు శ్రీను,నాయకులు దేవేంధర్‌రెడ్డి, చంద్‌పాషా, తాజుద్దీన్, రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

# దండుగన్న వ్యవసాయాన్ని పండుగలా మార్చిన సిఎం కేసీఆర్

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పాలకుర్తి, ప్రభాతవార్త:** ఒకప్పుడు వ్యవసాయాన్ని కొంత మంది దండుగన్నారని, అలాంటి వారికి వ్యవసాయాన్ని పండుగలా మార్చి సిఎం కెసిఆర్ బుద్ధి చెప్పారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం మండలంలోని పుట్నూర్ వ్యవసాయ మార్కెట్‌కు సంబంధించిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 15లక్షల రూపాయలతో డిఎంఎఫ్‌టి ఫండ్ ద్వారా నిర్మిస్తున్న ప్రహారీ గోడకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కొంత మంది వ్యవసాయాన్ని దండుగని అవహేళన చేశారని, కానీ కెసిఆర్ వ్యవసాయాన్ని పండుగలా మార్చి తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వత స్థానాన్ని పదిలం చేసుకున్నారని అన్నారు. రైతుల కోసం పెట్టుబడి సహాయం, ఉచిత విద్యుత్, రైతు బీమా, రైతు బంధు, వంటి పథకాలను తీసుకు వచ్చి రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపారని అన్నారు. వ్యవసాయ రంగంలో సిఎం కెసిఆర్ తీసుకు వచ్చిన ఈ మహోత్తరమైన మార్పులకు యావత్ భారత దేశం నేడు తెలంగణ వైపు చూస్తుందని అన్నారు. ఒకప్పుడు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందకపోవడంతోపాటు పెద్దపల్లి వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి దిగుబడిని అమ్ముకునే పరిస్థితి ఉండేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక ఎక్కడిక్కడే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు వెన్నెముకగా సిఎం కెసిఆర్ నిలుస్తున్నారని అన్నారు. పుట్నూర్ వ్యవసాయ మార్కెట్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకు వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి, వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, పుట్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజయ్య, వైస్ చైర్మన్ కోల సంతోష్, కన్నాల మార్కెట్ కమిటీ చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి, పుట్నూర్ సర్పంచ్ రావుల శారద, పొన్నం సాగర్, వేంనూర్ సర్పంచ్ కోల లత, కుక్కలగుడూర్ సర్పంచ్ గోంద్ర చందర్, జయ్యారం సర్పంచ్ చింతకింది నర్సమ్మ, బసంతనగర్ సర్పంచ్ కట్టెకోల వేణుగోపాల్ రావు, పాలకుర్తి సర్పంచ్ దుర్గం జగన్‌తోపాటు మండల తెరాసా అధ్యక్షులు ఇంజపురి నవీన్, తెరాసా నాయకులు కొప్పు రాజేశం, చింతకింది సత్యనారాయణ, ఆశాలు, జయ్యారం ఎంపిటిసి గంగాధర రమేష్, తెరాసా సీనియర్ నాయకులు గొల్లపల్లి విష్ణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాగం శ్రీనివాస్, గుల్ల శ్యాం, గుండా దేవేందర్, గోషిక తిరుపతి, నారమల్లయ్య తదితరులు హాజరయ్యారు.

# ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల పేరిట మోసాలకు పాల్పడ్డ నిందితుల అరెస్ట్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల పేరిట మోసాలకు పాల్పడ్డ నిందితుల అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు గోదావరిఖని టూటౌన్ సిఐ 2 అబ్బాలోద్దీన్ తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో పర్మినెంట్ ఉద్యోగం పేరుతో 8లక్షల 20వేల రూపాయలు తీసుకొని మోసం చేయడంతో అపరాధి శ్రీనివాస్ ఆత్మహత్య యత్నానికి పాల్పడినట్లు సిఐ తెలిపారు. విఠల్‌నగర్‌కు చెందిన శ్రీనివాస్‌కు అడ్డగుంటపల్లిలో నివాసం ఉంటున్న తోట సంతోష్, తూము నర్సయ్య, తూము తిరుపతి ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగం పెట్టిస్తామని 5.70లక్షల రూపాయలు తీసుకొని కొద్ది రోజులు తాత్కలికంగా ఉద్యోగం పెట్టించి పర్మినెంట్ ఉద్యోగం పేరుతో మరో 2.30లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని అన్నారు. దీంతో చేసేది ఏమీ లేక 2.30లక్షల రూపాయలు ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హమాలీ లోడింగ్ కో ఆపరేటీవ్ సొసైటీ అధ్యక్షుడు సిహెచ్.ఉపేందర్, ట్రెజరర్ పనుసూటి రామస్వామి, కేశవ రాజయ్యలకు అప్పగించాడని తెలిపారు. ఆరు నెలలు గడిచిన పర్మినెంట్ ఉద్యోగం పెట్టించకపోగా, ఉద్యోగం పోతుందని తన డబ్బులు తనకు ఇవ్వాలని బాధితుడు వారిపై ఒత్తిడి తీసుకు రావడం జరిగిందని తెలిపారు. ఎన్నిసార్లు అడిగినా డబ్బులు తిరిగి ఇవ్వకపోగా ఈ డబ్బులను మోహన్ గౌడ్, గుండు రాజులకు ఇచ్చామని బెదిరింపులకు



పాల్పడ్డారని, దీంతో ఆవేదనకు గురైన శ్రీనివాస్ సెప్టెంబర్ 26న సమ్మక్క గద్దెల వద్ద పురుగుల మందు తాటి ఆత్మహత్యకు యత్నించాడని, వెంటనే బాధితున్ని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేస్తున్నారని తెలిపారు. అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఆరుగురిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపగా, మోహన్ గౌడ్ రాజులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్ఐలు శ్యాంపటేల్, కళాధర్ రెడ్డి, మహమ్మదుల్లాలు ఉన్నారు.

# గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలి

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్ రెడ్డి




**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అక్టోబర్ 16న నిర్వహించే గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి జిల్లా కలెక్టర్‌లను, సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం హైదరాబాద్ కలెక్టరేట్ నుంచి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి ఇతర సభ్యులతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా అక్టోబర్ 16న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ, డిసిపి సిహెచ్.రూపేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 16 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని, సిసి కెమరాల ఏర్పాటుతోపాటు పరీక్షలు సజావుగా నిర్వహించేందు లైజన్ అధికారుల, చీఫ్ సూపరింటెండెంట్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షకు సంబంధించి అభ్యర్థుల సందేహాలను నివృత్తి కోసం జిల్లా కలెక్టరేట్‌లో 7995070702 నెంబర్‌తో కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. డిసిపి రూపేష్ మాట్లాడుతూ ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు మహిళా పోలీస్ సిబ్బంది ఉండే విధంగా ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ సూపరింటెండెంట్ తూము రవీందర్, లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, తహాశీల్దార్లు, సంబంధిత అధికారులున్నారు.



# బాలికల లక్ష్యల సాధనకు సంపూర్ణ సహకారం

- కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** బాలికలు తమ లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన సహకారం సంపూర్ణంగా అందజేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపను కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో ప్రతిభ ఊపిన బాలికలను గుర్తించి వారిని ప్రశంస పత్రం, మెడల్‌తో సత్కరించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ గ్రూప్ ఫోటో దిగారు. కార్యక్రమంలో బాల రక్ష భవన్ కో ఆర్డినేటర్ సుగుణ, సిడబ్ల్యూసి చైర్మన్ శ్రీధర్, డిసిపి ఓ కమలాకర్, సిడబ్ల్యూసి మెంబర్స్, చైల్డ్ కో ఆర్డినేటర్, మెంబర్, డిసిపి సిబ్బంది ఉన్నారు.

# ఇరిగేషన్ ఈఈని నిలదీసిన ట్రాక్టర్ యజమానులు

- మొరం డబ్బులు చెల్లించడం లేదని ఇరిగేషన్
- అత్యవసర సమయంలో నేనే చెల్లిస్తానంటూ చెప్పిన ఈఈ
- ప్రస్తుతం మాట దాటవేస్తున్నాడు అంటూ ట్రాక్టర్ యజమానుల ఆందోళన



**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** జగిత్యాల అర్బన్ మండలంలోని మోతె చెరువు కట్ట గత జులైలో కురిసిన భారీ వర్షాలకు తెగిపోవడంతో అత్యవసర సమయంలో మొరం పోయాలని గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానులకు ఇరిగేషన్ ఈఈ చెప్పడంతో హుటాహుటీనా గ్రామానికి చెందిన పలు ట్రాక్టర్లతో మట్టిని తరలించి కట్టను సరి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్టకు 330 ట్రిప్పుల మొరం కట్ట మరమ్మతుల కోసం ఇరిగేషన్ అధికారుల ఒప్పందం మేరకు పోయడం జరిగిందని, మొదటగా ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.600 చొప్పున చెల్లిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఇప్పుడు కేవలం ట్రిప్పుకు రూ.190 మాత్రమే చెల్లిస్తామని ఇరిగేషన్ అధికారులు పేర్కొంటున్నారని ట్రాక్టర్ యూనియన్ సభ్యులు చెరువు కట్టపై ఆందోళనకు దిగారు. గత 3 నెలలు నుంచి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. మొత్తం రూ.2.25 లక్షలకు గాను కేవలం రూ.50 వేలు మాత్రమే చెల్లించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు చెల్లిస్తే తప్ప చెరువులో ఎలాంటి మొరం పోయడానికి వీలులేదని తేల్చి చెప్పిన ట్రాక్టర్ యాజమానులు. కాగా ఇరిగేషన్ ఈఈ ఖాన్ గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వచ్చే నెలలో డబ్బులు చెల్లిస్తానంటూ హామీ ఇవ్వడంతో శాంతించిన ట్రాక్టర్ యజమానులు. ఈ ఆందోళనలో మోతె ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు పిట్ట గంగాధర్, సభ్యులు మానుక రాములు, సతీష్‌రెడ్డి, రమేష్, రాజు, రవి, మదర్, మధు, మల్లేషం, రవి, గంగారెడ్డి, మహేష్, రాజు, మహేష్, తదితరులు ఉన్నారు.

# కంటిచూపు కోల్పోయిన యువకుడు

- పోషణ భారంగా ఫించన్‌పైనే ఆధారం
- శస్త్ర చికిత్స చేయిస్తే తిరిగి కళ్లు వస్తాయని వైద్యుల వెల్లడి
- ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు - పక్షవాతంతో తండ్రి, వృద్ధాప్యంలో తల్లి



**తంగళపల్లి, ప్రభాతవార్త :** ఎదిగిన కొడుకు తమ బాగోగులు చూస్తాడు అనుకుంటే... విధి ఆడిన వింత నాటకంలో 20 ఏళ్ల వరకు కనిపించిన కళ్ళు ఒక్కసారిగా చీకట్లను కమ్ముకున్నాయి. వృద్ధ తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాల్సిన కొడుకు గుడి డ్డవాడిగా మారి దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. వివరాల్లోకి వెళితే తంగళపల్లి మండలం టెక్స్‌టైల్ పార్కు(ఇందిరమ్మ కాలనీ)లో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న సామల రమేష్(28) అనే నేత కార్మికుడు గతంలో వైపని, గుమస్తాగా పనిచేశాడు. దృష్టిలోపంతో బాధపడుతూ రెండు కండ్లు కనిపించకుండా పోయాయి. దీంతో ఏ పని చేయకుండా ఇంటివద్దే ఉంటున్నాడు. అతని తండ్రి సామల సిద్దయ్యకు పక్షవాతం రావడంతో ఇంటికే పరిమితమయ్యాడు. అతని మందుల ఖర్చులకు వారికి వచ్చే పెన్షన్ ఆధారమవుతుంది. శస్త్ర చికిత్స చేస్తే కళ్ళు తిరిగి వస్తాయని వైద్యులు చెప్పడంతో అతనిలో మనోధైర్యం కలిగింది. పూట గడవడమే కష్టంగా ఉన్న వారికి పెద్ద మొత్తంలో డబ్బులు ఎలా సమకూర్చాలో తెలియడం లేదు. ఆపన్నహస్తం కోసం ఎదురుచూసు ్తన్నారు. ఎవరైనా దాతలు సహాయం చేస్తే తనకు కంటిచూపు వస్తుందని వేడుకుంటున్నాడు. ఈ నిరుపేద కుటుంబాన్ని మంత్రి కేటిఆర్ ఆదుకోవాలని స్థానికులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# సోషల్ మీడియాలో వచ్చిన కథనానికి స్పందించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

- చిన్నారుల ఉచిత విద్యాబోధనకు మై వేములవాడ ట్రస్టు సహకారం

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :** వేములవాడ రూరల్ మండలంలోని వట్టెంల గ్రామానికి చెందిన కట్ట మల్లేశం-లత దంపతులకు ఇద్దరు కుమార్తెలు మోక్షిత(8), కావణ్య(5). మల్లేశం సైకిల్ రిపేర్ షాపు నిర్వహిస్తూ కుటుంబాన్ని వెళ్లదీస్తున్నాడు. గత నెలలో పిల్లల తండ్రి మల్లేశం గుండెపోటుతో మరణించడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితులు అస్తవ్యస్తంగా మారాయి. పిల్లలను చదివించే స్థోమత నాకు లేదని పిల్లల తల్లి లత ఆవేదన చెందుతున్న నేపథ్యంలో మంగళవారం ఓ సోషల్ మీడియాలో వచ్చిన ఈ కుటుంబం కథనానికి మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులు చలించి, స్పందించి పిల్లలను బాగా చదివించాలనే సదుద్దేశ్యంతో వేములవాడ పట్టణంలోని జవహర్‌లాల్ నెహ్రూ విద్యా సంస్థల కరస్పాండెంట్ ఈశ్వరగారి నరహరిశర్మతో నిరుపేద చిన్నారులకు ఉచిత విద్య అందించాలని ట్రస్టు సభ్యులు కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన ఈశ్వరగారి నరహరిశర్మ చిన్నారులకు విద్యను జవహర్‌లాల్ నెహ్రూ పాఠశాలలో 10వ తరగతి వరకు పూర్తిగా ఉచిత విద్యను, యూనిఫాం(ఏకరూప దుస్తులు) అందిస్తామని, పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ విద్యా సంస్థల కరస్పాండెంట్ నరహరిశర్మ మాట్లాడుతూ గత కోవిడ్ సయమంలో దాదాపు 25 మంది విద్యార్థులకు ఒక సంవత్సరం పాటు పూర్తిగా ఉచిత విద్య అందించామని, నిరుపేద చిన్నారులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. కరస్పాండెంట్‌ను కలిసిన వారిలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులు మధు మహేష్, నగుబోతు రవీందర్, గొంగళ్ళ రవికుమార్, వొడ్యాల వేణు, నాగుల చంద్రశేఖర్, భసా మ్రంగి బసవరాజు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, ప్రతాప నటరాజ్, జూలపెల్లి రాజు, తాళ్ళపల్లి ప్రశాంత్, రాజు, పొలాస రాజేందర్, పిన్నింటి హన్మాండ్లు, గుడిసె మనోజ్ కుమార్, రిటైర్డ్ టీచర్ చల్లా సత్తయ్య తదితరులు ఉన్నారు.



# అంగన్వాడీ సెంటర్‌లో ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని భగవంతరావునగర్ 27వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిలర్ గోలి మహేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా అందించే పోషక ఆహారాలు గర్భిణీలు మరియు బాలింతలు సరైన ఆహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు మానసికంగా ఆరోగ్యంగా పిల్లలు ఎదగడం జరుగుతుందని అన్నారు. గర్భిణీలు మంచి ఆహారం ఆకుకూరలు, పాలు, కోడిగుడ్లు ప్రతిరోజు తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే ఆహారం ప్రతిరోజు స్వీకరించాలన్నారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ ఎస్.అరుణ మాట్లాడుతూ ఫిర్యాదులు పెట్టె ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతిఒక్కరూ మీయొక్క సలహాలు సూచనలు అందించాలని కోరారు. అలాగే అంగన్వాడీ హెల్ప్ లైన్ నెంబర్ 155209కి మాట్లాడి అవగాహన చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భారతి, ఎల్ఎంఎస్‌సి కమిటీ మెంబర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.



# ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ స్టేట్ టాపర్‌గా పారమిత విద్యార్థిని



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** ఇటీవల ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ ముంబాయి వారు నిర్వహించిన సైన్స్, మ్యాథ్స్ పోటీ పరీక్షలలో స్థానిక పద్మనగర్, పారమిత హెరిటేజ్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న నిత్య నావెల్ తెలంగాణ స్టేట్ టాపర్ అవార్డుతో పాటు నగదు పురస్కారాన్ని, స్టేట్ టాపర్ సర్టిఫికేట్‌ను అందుకుంది. నిత్య ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ నుండి పారమిత హెరిటేజ్ స్కూల్ తరపున " ది గోల్డెన్ స్కూల్ అవార్డు " అందుకుంది. ఈ సందర్భంగా పారమిత, ఐరిస్ పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ.... విద్యార్థులు ఏకాగ్రతతో చదువుతూ, వివిధ పోటీ పరీక్షల్లో పాల్గొంటూ వారి ప్రతిభను నిరూపించుకుని భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు ఎదగాలని, పారమిత విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి సర్వదా కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ ప్రసూన ప్రసాద్, రష్మిత ప్రసాద్, అనూకర్, ప్రధానోపాధ్యాయుడు సంజయ్ భట్టాచార్జీలు నిత్యను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రశ్మిత, అనూకర్ రావు, ప్రసూన, వియుయం ప్రసాద్, వినోద్ రావు, ప్రిన్సిపాల్ సంజయ్ భట్టాచార్య, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయ కర్తలు రబింద్ర పాత్రో, నవిత, లక్ష్మి, దీప్తి, హరిప్రియ, శ్రీలత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టెక్స్‌టైల్ పార్క్ కార్మికుల సమస్యలపై అధికారులు సమీక్ష జరిపి సమస్యలను పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని టెక్స్‌టైల్ పార్క్‌లో సిఐటియు నాయకులు బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ కార్మికులకు శాశ్వత ఉపాధి, మెరుగైన వేతనాలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ పార్కులో ప్రస్తుతం పనిచేస్తున్న కార్మికులకు పూర్తిస్థాయిలో ఉపాధి దొరకకపోవడంతో ఇతర పనులకు వెళ్లిపోతున్న పరిస్థితి ఉందన్నారు. దాదాపు 7 వేల మంది కార్మికులకు ఉపాధి లక్ష్యంగా 237 ప్లాట్లను ఏర్పాటు చేసిన పార్కులో ఒక దశలో 111 పరిశ్రమలు ప్రారంభించినప్పటికీ ప్రస్తుతం 60 పరిశ్రమలు కూడా పూర్తిస్థాయిలో నడవడం లేదని పార్కులో విద్యుత్ సబ్సిడీ లేకపోవడంతో చాలామంది యజమానులు విద్యుత్ భారంతో పరిశ్రమలను మూసివేయడం వలన కార్మికుల ఉపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మూతపడుతున్న పరిశ్రమలను తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని ఆందోళన చేపట్టిన సందర్భంగా ప్రభుత్వం పరిశ్రమలు మూతపడితే కార్మికులకు ఉపాధి పోతుందనే ఉద్దేశంతోనే విద్యుత్ సబ్సిడీ డబ్బులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చి జీవో విడుదల చేసినా కూడా కొంతమంది యజమానులు పవర్‌లూమ్స్‌ను అమ్ముకొని కార్మికులకు ఉపాధిని దూరం చేయడం జరిగిందని తెలిపారు. అటువంటి వారిపై అధికారులు చర్యలు తీసుకొని వారికి విద్యుత్ సబ్సిడీ డబ్బులు ఇవ్వకుండా మళ్ళీ పరిశ్రమలు ప్రారంభించి కార్మికులకు ఉపాధి కల్పించిన వారికే సబ్సిడీ డబ్బులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా టెక్స్‌టైల్ పార్కులో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా చాలా రోజుల క్రితం ప్రారంభించినటువంటి క్యాంటీన్ ఇప్పటివరకు కార్మికులకు అందుబాటులోకి తీసుకురావడం లేదని వెంటనే క్యాంటీన్ ప్రారంభించి కార్మికులకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. పార్క్‌లో ప్రస్తుతం నడుస్తున్న పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస మౌళిక, రక్షణ సదుపాయాలు కల్పించకపోవడం వలన కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదేవిధంగా ప్రభుత ్వం నుండి రావల్సినటువంటి యారన్ సబ్సిడీ డబ్బులు కూడా అందించడంలో కాలయాపన జరుగుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ వస్త్రాలకు కూడా కార్మికులకు సరైన కూలీరేట్లను నిర్ణయించకపోవడం వలన కార్మికులు కూడా చాలా నష్టపోవడం జరుగుతుంది కావున అన్ని సమస్యలపై అధికారులు కార్మికులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే సిఐటియు పవర్లూమ్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్స్‌టైల్ పార్క్ పవర్లూమ్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కూచన శంకర్, అక్కల శ్రీనివాస్, ఆడెపు శుభశేకర్, వేణు, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, చందు, ముకుందం, తదితరులు పాల్గొన్నారు.

# రెండవరోజు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**- జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఆదర్శ రైతులకు సన్మానం**

**- వ్యవసాయ పంటలపై రైతులకు అవగాహన**

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో భాగమైన సిరిసిల్ల వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ(అగ్రికల్చరల్) చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ సేవా కార్యక్రమంలో భాగంగా(ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరాన్ని రెండవ రోజు కస్బే కట్కూర్, రాళ్లపేట గ్రామంలో జాతీయ సేవా పథకం వారం రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా నూతనంగా విడుదల చేసిన వరి, జొన్న, పెసర, వంగడాల గురించి రైతులకు వివరించారు. పెరటి తోటల ప్రాముఖ్యతను వాటికి అనువైన కూరగాయల విత్తనాల కిట్లను రైతులకు అందజేశారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఆదర్శ రైతులను సన్మానించి సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించేలా సందేశాత్మక నాటకాలను విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించారు. అలాగే కస్బేకట్కూర్ గ్రామంలో ప్రస్తుతం సమాజంలో మహిళలు, పిల్లలు వికలాంగులు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు, వేధింపులు, హింసల నుండి రక్షణ కల్పించడానికి మహిళలకు సఖి కేంద్రం, వయోవృద్ధులశాఖ ఎంతో తోడ్పాటు సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. రెండు గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలో కొబ్బరి, ఉసిరి, జామ మామిడి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వలకొండ వేణుగోపాలరావు, పర్శరాములు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ్ద రాజేందర్, మాధవి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, రైతులు, ప్రధానో పాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆఫీసుకు నిప్పుపెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి**

*వేములవాడ, ప్రభాతవార్త :*

మునుగోడు నియోజకవర్గం చండూపాల్ మండలంలో కాంగ్రెస్ కార్యాలయానికి నిప్పు పెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి డిమాండ్ చేశారు. బుధవారం వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓడిపోతున్నామనే భయంతో మిగతా పార్టీల వారు ఇలా చేశారని అన్నారు. జెండా గద్దెలు పార్టీ ఆఫీసుకు నిప్పు పెట్టినంత మాత్రాన ప్రజల గుండెల నుండి కాంగ్రెస్ పార్టీ చెరిగిపోదన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి, దురిశెట్టి అరుణ్‌తేజచారి, కనికరపు రాకేష్, నాగుల రాముగౌడ్, అక్కనపల్లి నరేష్, వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్, దాడి మల్లేశం, కూర దేవయ్య, కొలకాని రాజు, తంగెళ్ల గణేష్, గంటల ప్రకాష్, వనపర్తి శంకర్, గడ్డం రేణుక, మర్రిపల్లి రాజు తదితరులు ఉన్నారు.



## చెక్కపల్లి అంగన్వాడీ కేంద్రంలో జాతీయ ఆరోగ్య దినోత్సవం

*వేములవాడరూరల్, ప్రభాతవార్త :*

వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి అంగన్వాడీ కేంద్రం 2 లో జాతీయ ఆరోగ్య దినోత ్సవం సందర్భంగాఏఎల్ఎంఎస్ కమిటీ సమావేశం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రానికి అందించే ఆహార వస్తువుల ప్రాధాన్యత వాటి యొక్క నాణ్యత గురించి చర్చించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం ద్వారా అమలవుతున్న ఆరోగ్యలక్ష్మి పథకం అనుబంధ పోషకాహారం వాటి ద్వారా పంపిణీ చేయబడుతున్న ఆహార వస్తువులు బాలామృతం, మురుకులు, గుడ్లు, పాలు, ఒక పూట పూర్తిస్థాయి భోజనం పిల్లల పెరుగుదల పర్యవేక్షణ దాని ప్రాముఖ్యత ఇతర సేవల గురించి తల్లులు సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ చొప్పరి అంజలి, ఏఎల్ఎంఎస్ కమిటీ చైర్‌పర్సన్, గ్రామ సర్పంచ్ అడ్డిక జైపాల్‌రెడ్డి, కమిటీ సభ్యులు తల్లులు పాల్గొన్నారు.



## మునుగోడుకు తరలిన బీఎస్పీ నాయకులు

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

మునుగోడులో ఉప ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో తంగళ్లపల్లి మండల బీఎస్పీ నాయకులు బీఎస్పీ అభ్యర్థి తరపున ప్రచారం చేసేందుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు బీఎస్పీ అభ్యర్థి గెలుపు దిశగా ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. మునుగోడుకు తరలి వెళ్ళిన వారిలో బీఎస్పీ మండల అధ్యక్షుడు గుండు ప్రేమ్ కుమార్, మండల నాయకులు కోలాపురం సురేష్, పొన్నాల నర్సింహులు, శ్యాగ యాదగిరి, మునిగె రాజ్ కుమార్, పొన్నాల రాజు, ఎల్ల రాజు, ఎర్రోళ్ల భరత్, కంసాల బాబు, తుడుం శ్రీకాంత్‌లు ఉన్నారు.



## కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలి..!

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 12, ప్రభాతవార్త:*

మండలంలోని శివునిపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉప్పుగల్లు వెళ్లేరోడ్డు అలాగే రైల్వేస్టేషన్ మూలమలుపు మసీద్ దగ్గర గెస్ట్‌హౌస్ ముందు రోడ్డు గుంతలుపడి ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. తూతూమంత్రంగా రోడ్డు నిర్మాణాలు చేపట్టి అధికారులు చేతులు దులుపుకున్నారని కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ విమర్శించారు. బుధవారం సతీష్ మాట్లాడుతూ రోడ్డువేసి సంవత్సరం గడవక ముందే రోడ్డు దెబ్బతినడం ఎవరి తప్పిదం కాంట్రాక్టర్‌దా లేక అధికారులదా, ప్రజాప్రతినిధులదా అని ప్రశ్నించారు. నాణ్యతలేకుండా రోడ్డునిర్మాణం చేసి బిల్లులు తీసుకునే కాంట్రాక్టర్లు ఉన్నంత కాలం ఈ రోడ్ల వ్యవస్థ అవస్థపాలే అవుతుందన్నారు. రోడ్డు గుంతలు పడి ప్రయాణీకులకు, వాహనాలు ప్రమా దాలకు గురవుతుంటే మామూళ్ల మత్తులో అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడం బాధాకరమన్నారు. ప్రజల అభివృద్ధి పనులకోసం కోట్లాది రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తే అభివృద్ధి కంటే ఎక్కువ కమిషన్ రూపంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజా ధనాన్ని దోచుకుతింటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి బాధ్యులైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టర్‌ను వెంటనే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని సతీష్ డిమాండ్‌చేశారు. లేనియెడల కాంగ్రెస్‌పార్టీ తరపున పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

### ఐటిఐలో మూడో విడత

# అడ్మిషన్‌లు ప్రారంభం

**- ప్రిన్సిపల్ జి.కనకయ్య**

*తంగళ్లపల్లి, ప్రభాతవార్త :*

ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలల్లో ఐటిఐలో మూడో విడత అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ జి.కనకయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేటి నుండి ఈ నెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నదని తెలిపారు. ఇంతకుముందే దరఖాస్తు చేసుకున్న అభ్య ర్థులు మరో కళాశాలకు స్లైడింగ్ చేసుకునే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకునే అభ్య ర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, టిసి, పాస్‌పోర్టు సైజ్ ఫోటోతో ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆశావర్కర్ల సేవలు అమోఘం

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 12, ప్రభాతవార్త:*

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండలంలోని ఆశావర్కర్లకు చీరల పంపిణీ కార్యక్రమంలో జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య ముఖ్యఅతిథులుగా పాల్గొని చీరలు పంపిణీ చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లా డుతూ రాష్ట్ర



ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రతియేటా బతుకమ్మ చీరలతోపాటు ఆశా వర్కర్లకు చీరలు అందిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశాల మేరకు తాము ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో ఆశావర్కర్ల సేవలు అమోఘమన్నారు. తమప్రాణాలను ఫణంగా పెట్టి ఇంటింటికి తిరిగి కరోనా రోగులకు సేవలు చేసిన వారి ఋణం తీర్చుకోలేనిదన్నారు. ప్రజల ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించే ఆశావర్కర్లను తమ చేతుల మీదుగా చీరలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుర్రం రాజు, డాక్టర్ ప్రసన్నకృష్ణ, సూపర్ వైజర్ రమణ, ఏఎన్ఎంసునీత, వైద్యసిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

*పాలకుర్తి, అక్టోబరు 12, ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు సోమన్న అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సీఐటీయు మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన ఎనిమిదేళ్లలో కార్మికులకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పోరేట్ వ్యాపార యజమానులకు అనుకూలంగా చట్టాలు కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చారని అన్నారు. ఎనిమిదిగంటల పని 12గంటలకు పెంచారని పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు పెంచడం లేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలపై ఈనెల 14న పాలకుర్తిలో జరిగే మండల మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను రూపకల్పన చేస్తామని మండలంలోని కార్మికులందరూ పెద్దఎత్తున పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.వెంకన్న, అనిల్, నవీన్, నర్సయ్య, సోమనర్సయ్య, పాల్గొన్నారు.

## 14న సోమన్న ఆలయంలో సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం

*పాలకుర్తి, అక్టోబరు 12, ప్రభాతవార్త:*

పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 14న ఉదయం 11గంటలకు కొబ్బరికాయలు ఇతర పూజాద్రవ్యములు అమ్ముకునే హక్కు(అభిషేక పూజ సామాగ్రి, వాహన పూజాసామాగ్రి మినహాయించి) కొబ్బరి చిప్పలు పోగుచేసుకునే హక్కు సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రజనీకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఈనెల 13న గురువారం సాయంత్రం 5గంటలవరకు దేవస్థానం కార్యాలయంలో రూ.1వేయి చెల్లించిటెండర్‌షెడ్యూల్ పొందగలరని తెలిపారు. పూర్తి వివరాలకు ఆలయ ఈవో కార్యాలయాన్ని సంప్రదించాలని ఈవో కోరారు.

# ధర్మారంలో ప్రజా దర్బార్ నిర్వహించిన రిటైర్డ్ సిఐ దాసరి భూమయ్య

**-- బాధితుడికి అండగా నిలిచిన గ్రామస్థులు**

**-- కొంత మంది స్వార్ధం వల్లనే ఇరువర్గాల మధ్య విభేదాలు**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో బుధవారం స్థానిక ఎస్‌సి కాలనీలో ప్రజల సమక్షంలో రిటైర్డ్ సిఐ దాసరి భూమయ్య ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. మారేపల్లి రఘుపతి అనే వ్యక్తి తనకు అన్యాయం జరిగిందని దాసరి భూమయ్యను సంప్రదించగా ఈ విషయాన్ని ధర్మారం గ్రామంలోనే పరిష్కరిద్దామని చెప్పి బుధవారం ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి ప్రజల సమక్షంలో సమస్యపై మాట్లాడుతూ.... మారేపల్లి రఘుపతి, అశోక్‌ల మధ్య ఉన్న భూవివాదం గత సంవత్సరం కాలంగా నడుస్తున్నదని వాస్తవానికి అశోక్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులు గతంలోనే మారేపల్లి రఘుపతికి శాయంపేట రోడ్డులో గల కోళ్ళ ఫారాలకు సంబంధించిన స్థలాన్ని రఘుపతికి అమ్మినట్లు అన్ని ఆధారాలు ఉన్నాయని ఆ స్థలం రఘుపతికి చెందినదే అని గ్రామస్థులు కూడా చెప్పడం జరిగిందని, ఈ సమస్యపై ఇరు వర్గాలతో మాట్లాడిన దాసరి భూమయ్య ఆ స్థలం రఘుపతికి చెందినదే అని నిర్ధారించారు. దానికి గ్రామస్థులు కూడా అంగీకారం వ్యక్తం చేశారు. అయితే స్థానిక అధికార పార్టీ నేత తన స్వార్ధం కోసం అశోక్, రఘుపతిల మధ్య విభేధాలు సృష్టిస్తూ చిన్న విషయాన్ని పెద్దదిగా చేయడంలో తన వంతు పాత్ర పోషిస్తున్నాడని ఇక్కడ అందరికి అర్ధమయ్యేలా ప్రజా దర్బార్‌లో పాల్గొన్న పెద్దలు తేల్చి చెప్పారు. స్థలాన్ని అమ్మిన అశోక్ కొనుగోలు చేసిన రఘుపతి ఇద్దరు మంచివారే అని కాకపోతే కొంత మంది చెప్పుడు మాటలు విని వారు ఈ విధంగా గొడవలకు దిగడానికి కారణమైందని వారన్నారు. స్థానిక పోలీసులు కూడా రఘుపతికి న్యాయం చేయాలని ఈ విషయంపై స్థానిక సిఐకి తాను కూడా సమస్యపై వివరణ ఇస్తామని పోలీసులు కూడా న్యాయ, అన్యాయాలు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.... అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉంటున్న గ్రామస్థులు మధ్య కొంత మంది స్వార్ధపూరితమైన రాజకీయాల కొరకు మనస్పర్ధలు సృష్టించడం కరెక్ట్ కాదని అన్నారు. ఇప్పటి వరకు ధర్మారం గ్రామంలో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్న సంఘటనలు చాలా తక్కువ అని ఆయన అన్నారు. ఈ సంఘటనలపై స్పందించిన దాసరి భూమయ్యకు, శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇరు వర్గాల మధ్య సమస్య ఒకరికి వచ్చిందని దీనికి త్వరలోనే పరిష్కారం చూపుతామని వారు అన్నారు. స్వార్ధపు రాజకీయ నాయకుల మాటలు పట్టించుకోవద్దని ప్రజల చేత ఎన్నుకోబడ్డ నాయకులు ప్రజలకు సేవ చేయాలే తప్ప ఇలా విభేదాలు సృష్టించవద్దని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పైడిపల్లి అంజయ్య, దళిత నాయకులు మారేపల్లి అంజయ్య, శనిగరపు మల్లయ్య, మారేపల్లి పోచయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# మా భూమి మాకే కావాలని వడ్డెర కులస్థుల ధర్నా

**-- కరీంనగర్ జడ్‌పి చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా నినాదాలు**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

మా భూమి మాకే కావాలని వడ్డెర కులస్థులు జమ్మికుంట పట్టణంలోని



గాంధీ చౌరస్తా వద్ద సుమారు 200 మంది వడ్డెరలు సర్వే నెంబర్ 275లో ఎకరం భూమి మాదే అంటూ చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో చేశారు. కరీంనగర్ జడ్‌పి చైర్‌పర్సన్ కనుమల్ల విజయ గణపతి, స్థానిక తహశీల్దార్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మాకు అన్యాయం జరిగితే ఆత్మహత్యలకు అయిన సిద్ధపడతామని ఈ సందర్భంగా వడ్డేర కులస్థులు హెచ్చరించారు. సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి వారిని తరలించారు. మాకు ఇక్కడ న్యాయం జరగకపోతే కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా, రాస్తారోకో చేస్తామని అన్నారు. అధికార పార్టీ నేతల అండదండలతో అధికారులు కూడా మాకు అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# రోడ్డు పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని బస్టాండ్ వెనుకాల గల మేదరివాడలో



రోడ్డుకు ఇరువైపుల ప్రజలకు ఇబ్బంది ఉన్న చెట్లను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించి దగ్గర ఉండి ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చెట్లను తొలగించి రోడ్డును క్లీన్ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావుతో పాటు కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం చేసేవారికే మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ పదవి ఇవ్వాలి

**-- టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తూరి సాగర్**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ పదవి రైతులకు న్యాయం చేసే వారికే కేటాయించాలని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉత్తమ సామాజికవేత్త (ప్రభుత్వ) అవార్డు గ్రహీత కొత్తూరి సాగర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జమ్మికుంట తొలి టిఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షునిగా పనిచేసినట్లు ఆయన తెలిపారు. మానేరు నుండి కొత్త మంచి నీటి పైప్‌లైన్ కోసం 153 రోజుల నిరహార దీక్ష చేసి ప్రాణాల మీదకు వచ్చినా ప్రజల కోసం నిరంతరంగా పోరాడినట్లు పేర్కొన్నారు. తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తిగా నాలాంటి వారి సీనియర్ల అభిప్రాయం తీసుకోవాలన్నారు. అప్పుడే టిఆర్ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యానికి మనుగడ ఉంటుందని తెలిపారు. మార్కెట్ చైర్మన్లు మారుతున్నారు. కానీ రైతుకు పరిపూర్ణమైన న్యాయం జరుగుతుందా అనేది ఆలోచిస్తే తెలుస్తుందని తెలిపారు. అలా జరగాలంటే రైతుకు న్యాయం చేసే వారికే పదవి ఇవ్వాలని, అన్ని రకాలుగా సమాచారాన్ని సేకరించి పదవి ఇస్తారని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ మంత్రి కేటిఆర్ ని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లను అభ్యర్ధిస్తున్నట్లు పేర్కొన్నారు.



# జమ్మికుంట మార్కెట్‌లో పత్తి గరిష్ట ధర రూ. 8116

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం కాటన్ విడి పత్తిని రైతులు 61 వాహనాలలో 305 క్వింటాళ్ళ విడి పత్తిని మార్కెట్‌కు



తీసుకురాగా గరిష్ట ధర రూ. 8116, మోడల్ ధర రూ. 7500, కనిష్ట ధర రూ. 6800 చెల్లించి ఖరీదార్లు కొనుగోలు చేశారు. అదే విధంగా 30 మంది రైతులు 53 క్వింటాళ్ళ పత్తిని బస్తాల్లో తీసుకురాగా గరిష్ట ధర రూ. 8111, మోడల్ ధర రూ. 8000, కనిష్ట ధర రూ. 5500 చెల్లించి కొనుగోలు చేశారు. మార్కెట్ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్‌కుమార్, కార్యదర్శి రెడ్డి నాయక్ కొనుగోళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతులు పండించిన పత్తిని మార్కెట్ యార్డ్‌కి తీసుకువచ్చి అధిక ధరలు పొందాలని రైతులను కోరారు.

# మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్ధిక సహాయం

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కట్ట లచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య మృతురాలికుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఖర్చుల నిమిత్తం 2వేల రూపాయలను కుటుంబ సభ్యులు రాములు, సదయ్యలకు అందజేశారు. ఆయన వెంట వార్డు సభ్యుడు చింతల రాజయ్య, వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పైడిమల్ల శ్రీనివాస్, కట్ట శ్రీనివాస్, రాచర్ల సమ్మయ్యలు ఉన్నారు.



# సీఐటీయు మండల మహాసభను జయప్రదం చేయండి

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 12, ప్రభాతవార్త:*

ఈనెల 16న డివిజన్‌కేంద్రంలోని శ్రీవాణి గురుకులంలో నిర్వహించే సీఐటీయు స్టేషన్‌ఘన్‌పూర్ మండల మహాసభ కరపత్రాన్ని మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కొడెపాక యాకయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికి 16న మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలో అన్నిగ్రామాల నుంచి వివిధ శాఖలలో పనిచేసే కార్మికులు అధికసంఖ్యలో పాల్గొంటారని, మహాసభ ప్రారంభానికి ముందు భారీ ర్యాలీతో కార్మికుల ప్రదర్శన, ఆరోజు మండలంలో ఉదయం 10గంటలకు స్థానిక రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ మీదుగా మహాసభ ప్రాంగణానికి చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో వెలిశాల రాజు, లింగనబోయిన యాదగిరి, వెలిశాల చినరాజు, గుడిశాల సోమన్న, కలకోటి కొమురయ్య, తోడంగల అనిల్, గొడిశాల పరశురాములు, లింగనబోయిన రాజ్‌కుమార్, గొడిశాల కుమార్ పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసిన రాకేష్ రెడ్డి సైన్యం

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎరుకొండ స్వామి, రాపర్తి చంద్రయ్యలు గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం అందుకున్న కొమ్మిడి రాకేష్ రెడ్డి 50 కేజీల బియ్యం పంపించగా



యువ సైన్యం వ్యవస్థాపకుడు పోతారవేన సతీష్ కుమార్, సమ్మయ్య, కుమార్, నర్సయ్య, మొగిళి తదితరులు 50 కేజీల బియ్యం అందజేశారు. అనంతరం మృతికి గల కారణాలను తెలుసుకుని సానుభూతి తెలిపారు.





# ఆదిలాబాద్ వార్త

# గ్రూప్-1 పరీక్షను పగడ్బందీగా నిర్వహించాలి

**- తెలంగాణ పబ్లిక్ కమిషన్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి**

కుమ్రం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్‌లు, గ్రూప్-1 పరీక్ష కేంద్రాల ముఖ్య పర్యవేక్షకులు, ఆర్డివోలు, తహసీల్దార్‌లు, లైజనింగ్, సహాయ లైజనింగ్ అధికారులతో కలిసి గ్రూప్-1 పరీక్ష ఏర్పాట్లపై తెలంగాణ పబ్లిక్ కమీషన్ చైర్మన్ బి. జనార్ధన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహిస్తున్నందున ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని చైర్మన్ తెలిపారు. ఇప్పటి వరకు 2.60లక్షల మంది అభ్యర్థులు హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని, ఎవరైనా అభ్యర్థులు టీఎస్‌పీఎస్‌సి వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవాలని, ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పరీక్షకు పూర్తి ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ గ్రూప్ -1 పరీక్ష నిర్వహణ కొరకు 10 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 2,378 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరం, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్, అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా రెవెన్యూ అధికారి సురేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

సిరికొండ, ప్రభాతవార్త

మండలంలోని ధర్మసాగర్ గ్రామానికి చెందిన సకారం నాయక్ మృతి చెందాడు. ఈవిషయం తెలుసుకున్న మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. వారితో పాటు బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు బోయిన్‌వాడ్ అమోల్, సర్పంచ్ రఘురాం, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, పోచంపల్లి సర్పంచ్ లచ్చురాం, రాంపూర్ ఉప సర్పంచ్ ప్రహ్లాద్, మాజీ సహకార సంఘం అధ్యక్షులు మోరే దిలీప్, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## శబరిమలకు అయ్యప్ప స్వాముల పాదయాత్ర

ముథోల్,ప్రభాతవార్త

ముథోల్ మండలంలోని అష్టా, గన్నోరా, బ్రాహ్మన్ గాస్, బోరరేగాం, కొండల్ వాడి, గ్రామాల నుండి కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలకు మహాపాయాత్రగా బయల్దేరారు. అయ్యప్ప స్వామి మలా వేసుకుని గ్రామంలో ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తల్లిదండ్రులు, పెద్దలు, గ్రామస్థుల ఆశీర్వచనం తీసుకొని దాతత్రి రతన్, సుధాకర్ యాదవ్, సునిల్ గురుస్వాముల ఆధ్వర్యంలో యాత్ర ప్రారంభించారు. 45 రోజుల పాటు పాదయాత్ర చేసి శబరిమల చేరి అయ్యప్పస్వామికి ఇరుముడి సమర్పించి స్వామిదర్శనం చేసుకొని వస్తామని అయ్యప్ప సావమి దీక్ష చేపట్టిన భక్తులు తెలిపారు. అయ్యప్ప స్వాములను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రామారావు పటేల్, సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల పాదయాత్రపై సమీక్ష

భైంసా రూరల్,ప్రభాతవార్త

ముథోల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఈనెల 21వ తేదిన బాసర నుండి చేపట్టిన బోయే 22,23వ తేది వరకు వైస్ఎస్ షర్మిల ప్రజాప్రస్థాన యాత్ర ఏర్పాట్ల పై బుధవారం భైంసా ఆర్అండ్‌బి గెస్ట్ హౌజ్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో యాత్ర రాష్ట్ర పరిశీలకులు చంద్రహాస్ రెండ్డి, రఘునాథ్‌రెరడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ బెజ్జంకి అనిల్‌కుమార్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు లోక లక్ష్మరెడ్డి, ముథోల్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ బెజ్జంకి ముత్యం రెడ్డి, వైఎస్సాఆర్ విగ్రహ పరిరక్షణ కమిటి జిల్లా కో ఆర్డినేటర్ జంగం ఓం ప్రకాష్, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.



## ఐదు లీటర్ల నిషేధిత గుడుంబా స్వాధీనం

**- ఒకరి అరెస్ట్**



ఖానాపూర్, ప్రభాతవార్త :

ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఖానాపూర్ మండలానికి చెందిన కొమ్ముతాండాలో ఎక్సైజ్ నిఫూ విభాగం, ఆదిలాబాద్ అధికారులు, సిబ్బంది బుధవారం రోజు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ సంపత్ క్రిష్ణ తెలిపారు. ఈ తనిఖీల్లో కొమ్ము తాండాకు చెందిన గుగ్లావత్ పుల్యానాయక్, నిషేధిత గుడుండా అమ్ముతుండగా కనుగొని, అతని వద్ద ఒక పాలిథీన్ కవర్‌లో సుమారు ఐదు లీటర్ల నిషేధిత గుడుంబా స్వాధీనం చేసుకుని అరెస్ట్‌చేసి, ఒక నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. చట్టరీత్యా నిషేధిత గుడుంబా తయారుచేసినా, అమ్మినా, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సీఐ ఎ.రాకేష్ కుమార్, ఎక్సైజ్ ఎస్సై రాయబారపు రవికుమార్, సిబ్బంది రవి, నరేంధర్, సందీప్, ప్రకాష్, జమీర్, అరవింద్‌లు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం కింద ఎంపీడీఓకు దరఖాస్తు

పెంబి,ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర పిలుపు మేరకు మండల బీజేపి నాయకులు సమాచార హక్కు చట్టం కింద కేంద్ర ప్రభుత్వం 2014 నుండి 2022 జూన్ వరకు గ్రామ పచాయతీకు ఇస్తున్న నిధులను నివేదిక ఇవ్వాలని ఎంపీడీఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తులాల సదాశివ్, ప్రధాన కార్యదర్శులు భుక్య రాజు, అంగ నర్సయ్య, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు టేకం భీంరావు, డాక్టర్ చైతన్య, తదతరులు పాల్గొన్నారు.



## బీజేపీ నాయకుల పర్యటన

ఆదిలాబాద్, ప్రభాతవార్త

తలమడుగు మండలంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ బీజేపీ పార్టీ ఆదేశానుసారం ప్రతి పోలింగ్ బూత్‌లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందస్తు పోలింగ్ బూత్ కమిటీల ఏర్పాటుకు తలమడుగు, లింగి, సుంకిడి, కొత్తూర్, డోర్లి, ఝురి, చర్లపల్లి గ్రామాలను సందర్శించారు. పోలింగ్ బూత్ లిస్టులను పరిశీలించారు. పూర్తి అయిన బూత్ లిస్టులను తీసుకున్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. వారితో పాటు తలమడుగు బీజేపీ మండల అధ్యక్షులు బొనగిరి స్వామి ధనుంజయ్, మంతెన శ్రీకాంత్, నల్ల మనోహర్‌రెడ్డి, పొచ్చన్న, ఆయా గ్రామాల బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలో వైద్య శిబిరం

సిరికొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం రాష్ట్రీయ బాల్ స్వాస్థ ఆధ్వర్యంలో వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్రీయ బాల్ స్వాస్థ వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీటిని వేడి చేసి చల్లారి తాగాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు కృష్ణవేణి, ఫార్మాసిస్టు అరుణ్, ఏఎన్ఎం రోజా, ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ పాల్గొన్నారు.



## నిర్మల్ వార్త

# గ్రూప్-1 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అలీ**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఈనెల 16వ తేదిన నిర్వహించే గ్రూప్-1 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అలీ, జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్‌లు పేర్కొన్నారు. బుధవారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో విలేకర్లతఓ ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో మొత్తం 4493 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ప్రతీ ఒక్క అభ్యర్థి తమవెంట హాల్‌టికెట్‌తో పాటు మూడు పాస్‌ఫోటోస్ వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఇంటర్నెట్ సర్వర్ డౌన్ ప్రభావము తలెత్తినట్లయితే అభ్యర్థులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున అభ్యర్థులు వెంటనే హాల్‌టికెట్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. లేనియెడల అభ్యర్థులు ఇబ్బందులు పడేఅవకాశం ఉందన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా విద్యుత్, తాగునీరు వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పోలీసుశాఖ ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పట్టణంలోని ముఖ్య కూడళ్ల వద్ద హెల్ప్‌లైన్ సెంటర్లను సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందని సూచించారు. సరైన సమయంలో పరీక్ష కేంద్రానికి అభ్యర్థులు ఉండేలా చూసుకోవాలన్నారు.





## ఖానాపూర్ నూతన ఎస్సైగా రుక్మవార్ శంకర్

ఖానాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ నూతన ఎస్సైగా రుక్మవార్ శంకర్ బుధవారం రోజు బాధ్యతలను చేపట్టడం జరిగింది. ఇది వరకు విధులు నిర్వహించిన రజినీకాంత్ పెంబి మండలం ఎస్సైగా విధుల్లో చేరడం జరిగింది. నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సై రుక్మవార్ శంకర్ మాట్లాడుతూ.. ప్రజలు అందరూ శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించకుండా ఉండాలని, ఏదైన ఆపద వస్తే వెంటనే 100కి కాల్ చేయాలని తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్సైను పోలీసు సిబ్బంది స్వాగతం పలికి శాలువతో సత్కరించారు.

## భైంసా ఏఎస్పీను సన్మానించిన హిందు ఉత్సవ సమితి సభ్యులు

ముథోల్,ప్రభాతవార్త

ముథోల్ మండలంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దసరా, దుర్గాదేవి నిమజ్జన శోభాయాత్ర శాంతియుతంగా జరుపుకోవడానికి సహకరించిన భైంసా ఏఎస్పి కిరణ్‌కుమార్ ఖరే, ముథోల్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వినోద్‌కుమార్‌లను బుధవారం ముథోల్ హిందు ఉత్సవ సమితి ఆద్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు బోయిన్‌వాడ్ అనిల్, గౌరవ అధ్యక్షుడు ధర్మపురి సుదర్శన్, ఉపాధ్యక్షుడు సుభాష్, ప్రధాన కార్యదర్శి తాటివార్ రమేష్, సంయుక్త కార్యదర్శి జంబుల సాయి ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.





## వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

పెంబి, ప్రభాతవార్త

పంటల సాగులో రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలని, అవి పాటించడం వల్ల పంట సాగులో అవసరమయ్యే ఖర్చులను అదపులో ఉంచుకోవచ్చని ఇటిక్యాల వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్‌కుమార్ అన్నారు. మండలంలోని గుమ్మెన, ఎంగ్లాపూర్ గ్రామ రైతులు సాగు చేస్తున్న వివిధ పంటలను పరిశీలించి రైతులకు సశ్యరక్షణ మందులు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటల సాగులో చీడపీడల ఉధృతి ఎక్కువగా ఉన్న సమయాల్లో మండల వ్యవసాయ అధికారులు ఇచ్చే సలహాలను ప్రతీ ఒక్కరు పాటిస్తే చీడపురుగులను సమర్థ వంతంగా నియంత్రించవచ్చని అన్నారు. అనంతరం ఎంగ్లాపూర్‌లో ఆయిల్‌ఫాం అధికారులతో కలిసి ఆయిల్‌ఫాం తోటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నెటఫెమ్ కంపెని ప్రతినిధి ప్రభాకర్, రిలియన్స్ ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ మహేందర్, రైతులు పాల్గొన్నారు.



## అష్ట గ్రామాన్ని సందర్శించిన డీపీఓ శ్రీలత

బాసర, ప్రభాతవార్త

ముథోల్ మండడంలోని అష్ట గ్రామాన్ని బుధవారం జిల్లా పంచాయతీ ధికారి శ్రీలత సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలోభాగంగా చేపట్టిన పనులను పరిశీలించారు. అదే విధంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలోని వివిధ వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో అభివృద్ధి బాగుందని సర్పంచ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్ల సుకన్య, రమేష్, ఎంపీఓ అమిర్‌ఖాన్, ఎంపిటిసి సభ్యులు సునిత పోశెట్టి, నాయకులు అశోక్, కార్యదర్శి పోతన్న, తదితరులు ఉన్నారు.





## ఆర్థికసహాయం అందజేసిన అధికారులు

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త

నిర్మల్ మండలంలోని వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి బుధవారం రోజు అధికారులు ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవలే ఫీల్డ్ అసిస్టెంట్ దినేష్ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ విజయలక్ష్మి, ఏపిడి హెచ్‌ఎస్‌ఆర్, ఎంపిడివో, ఏపివో, పిఎస్, టిఎలు, సిఓ, ఎఫ్‌ఎలు పాల్గొన్నారు.



## పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం

**- జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ అన్నారు. నిర్మల్ జిల్లా కుంటాల పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ జైవంత్ ఫిబ్రవరి 25న అనారోగ్యంతో మరణించగా, అతని భార్య అరుణకు కో ఆపరేటివ్ సొసైటి ద్వారా 1,117,859 చెక్కును బుధవారం రోజున ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ప్రభుత్వ పరంగా అందాల్సిన బెనిఫిట్స్‌లు ఉంటే తక్షణం అందజేసే విధంగా చూస్తామని తెలిపారు. అనంతరం వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో ఆర్ఐ రామకృష్ణ, ఏఎస్ఐ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించిన ఫ్లోర్ లీడర్

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఖానాపూర్ పట్టణంలోని జెకె నగర్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకఉ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో ఆ కాలనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ సమస్యను గుర్తించిన మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ రాజుర సత్యం నిర్మల్ నుంచి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ తెప్పించి విద్యుత్ అధికారులతో అన్ని విధాలుగా మాట్లాడి దగ్గరుండి అన్ని రకాల పనులు చేయించి, కాలనీవాసులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ తిరుపతి, సంజీవ్, చిన్ని, ప్రవీణ్ రెడ్డి, జెకె నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త



మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, చైర్మన్ సద్దాం హుస్సేన్

# వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌లో లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత హెల్త్‌క్యాంపు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బుధవారం స్థానిక కాగజ్‌నగర్ రైల్వేస్టేషన్‌లో హెల్త్‌క్యాంపు, వైద్య ఆపరేషన్ రైలును ఆయన రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందని అన్నారు. వీరికి తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అదే విధంగా జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్, మార్వాడి, వైశ్య సమాజ్, మార్వడి సమాజ్, మర్చండ్ అసోసియేషన్ వారు కూడా సహరిస్తున్నారని అన్నారు. బుధవారం మొదటి రోజు కంటి వైద్య పరీక్షల కోసం సుమారు 600 నుండి 800 మంది వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అన్నారు. వారిని పరీక్షించి అవసరమైన వారికి కళ్ల అద్దాలు, ఉచిత ఆపరేషన్‌లు నిర్వహించి వారిని ఇంటి వరకు పంపించేందుకు సహకరిస్తారని తెలిపారు. అనంతరం వైద్య ఆపరేషన్ రైలులో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల పరికాలను, వసతులను పరిశీలించారు. ముఖ్యంగా ప్రతీ రోజు వైద్య శిబిరానికి తరలి వచ్చే వారికి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ ఆవరణలో ఉచిత భోజన వసతి కల్పిస్తున్నారు. ప్రాజెక్టు మేనేజర్ పునీత్ శర్మ, వైద్యులు రీటా తవురాలు మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికిఆపరేషన్‌లు చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్, పట్టణ సీఐ రవీందర్, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



వైద్య ఆపరేషన్ రైలును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



ప్రత్యేక రైలులోని వైద్యసేవలు పరికరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

# గ్రూప్-1 పరీక్షలు ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలి

**- కలెక్టర్ రాహుల్‌రాజ్**

కుమ్రం భీం జిల్లా ప్రతినిధి,ప్రభాతవార్త

కుమ్రం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాన రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న పరీక్షను పగడ్బందీగా నిర్వహించేందుకు అన్నిశాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు.

అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని, పరీక్ష కేంద్రంలోని హాలులో సీసీ కెమెరాలు, త్రాగునీరు, పారిశుధ్య నిర్వహణ పగడ్బందీగా చేపట్టాలని అన్నారు. ఆసిఫాబాద్‌లో 5, కాగజ్‌నగర్‌లో 5 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రం వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే దివ్యాంగులు గ్రౌండ్ ఫ్లోర్‌లో పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలని, బయోమెట్రిక్ ప్రక్రియ ఉదయం 8.30 గంటల లోపు పూర్తిచేయాలని ఉదయం 10.15 గంటల లోపు పరీక్ష రాసే అభ్యర్థులు వారికి కేటాయించిన గదుల్లో ఉండే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. టీఎస్‌పీఎస్‌సి సిబ్బంది ఈనెల 13వ తేదీన జిల్లాకు రానున్నందున వారి సమన్వయంతో వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. బయోమెట్రిక్ కేంద్రం వద్ద 60 మంది అభ్యర్థులు ఉంటే విధంగా ముఖ్య పర్యవేక్షకులు దృష్టిసారించాలని, పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మోబైల్ ఫోన్, క్యాలిక్‌లేర్ అనుమతించడం జరగదని, పరీక్ష సమయానికి ముందే అభ్యర్థులు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామ్ కోఆర్డినేటర్ శ్రీధర్ సుమన్, జిల్లా రెవెన్యూ అధికారి, సురేష్, తహసీల్దార్‌లు, పర్యవేక్షణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



సమావేశానికి హాజరైన అధికారులు



## అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

కెరమెరి, ప్రభాతవార్త

అక్రమ పశువుల తరలింపు విశ్వాసనీయ సమాచారం మేరకు అనార్‌పెల్లి ఎక్స్‌రోడ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుంగా (ఎంహెచ్34ఏవి0118) ఐచర్ వాహనం రావడంతో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా పశువులు వాహనంలో ఉండడంతో తనిఖీ నిర్వహించగా వాహనంలో ఎనిమిది ఎద్దులు, 11 గేదెలు ఉన్నట్లు గుర్తించి వాహనంలో ఉన్న వ్యక్తిని విచారించగా ఎలాంటి అనుమతులు లేకపోవడంతో వాహనాన్ని, పశువులను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్ తరలించామని ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. వాహనంలో సులేమాన్ ఖాన్ భైంసా గ్రామానికి చెందిన వాడు కాగా, ఎస్‌కె సద్దాం కెరమెరి మండలంలోని సుల్తాన్‌గూడకు చెందిన వాడు, ఎండి ఇమ్రాన్ ఐచర్ డ్రైవర్ నిజామాబాద్‌కు చెందిన వాడుగా గుర్తించి వారిని పశువుల వాహనంతో పాటు పోలీస్‌స్టేషన్‌కు తరిలించి కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. జంతువు వధ నిర్మూళలను తెలంగాణ జంతు సంరక్షణ యాక్టు కింద వారిపై 1977 సెక్షన్ 11 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## తెరాసతోనే అభివృద్ధి సాధ్యం

దహెగాం,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. బుధవారం మండలలోని కల్వడ ప్రధాన చౌరస్తా నుండి ఎర్రవాగు వంతెన వరకు , చంద్రపెల్లి నుండి చిన్నరాస్పల్లి, గెర్రె గ్రామాల వరకు డీఎంఎఫ్‌టి నిధులు రూ. 7.78 లక్షలతో ఎనిమిది కిలోమీటర్ల రోడ్డు మరమ్మతు పనులను ఆయన కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెరాసతోనే అనేక అభివృద్ధి పనులు సాధ్యమవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, జడ్పిటిసి రామారావు, వైస్ ఎంపిపి సురేష్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కంభగోని సంతోష్‌గౌడ్, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, తెరాస నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మన్ మడుగులో చేప పిల్లల విడుదల

కెరమెరి, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం 100శాతం ఉచితంగా పంపిణి చేస్తున్న చేప పిల్లలను బుధవారం అమ్మన్ మడుగు ప్రాజెక్టులో వదిలినట్లు జడ్పిటిసి దుర్పతబాయి, ఎంపిపి పెందూర్ మోతిరాం,వైస్ఎంపిపి అబ్దుల్ కలాం అన్నారు. ఉచితంగా పంపిణి చేస్తున్న ఈ పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణగౌడ్, డీఎఫ్ఓ సాంబయ్య, స్థానిక సర్పంచ్ గుణవంత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



# ఆనందంలో గోపాల మిత్రులు...

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



- ★ మరోసారి వేతనాలు పెంపు
- ★ 30శాతం వేతనాలు పెంచుతూ నిర్ణయం
- ★ రూ. 8,500 నుండి రూ. 11,050
- ★ కుమ్రం భీం జిల్లాలో 19 మందికి లబ్ధి
- ★ రాష్ట్ర ముఖ్యమంత్రి, పశుసంవర్ధకశాఖ మంత్రి, సిర్పూర్ ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం





కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

పశు సంవర్ధక శాఖలో గోపాల మంత్రలుగా పనిచేస్తున్న వారికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దసరా పండగ సందర్భంగా కానుక అందించారు. వేతనాలు పెంచుతూ జీవో జాచేశారు. దీంతో జిల్లాఓ 19 మంది గోపాల మిత్రలకు ప్రయోజనం చేకూరనున్నది. పశు సంవర్ధకశాఖలో ముఖ్య భూమిక పోషిస్తున్న గోపాల మిత్రలు వేతనాల పెంపుతో మరింత ఉత్సాహంగా పనిచేయనున్నారు. వీరికి రెండో సారి 30 శాతం వేతనాలు పెంచుతూ జీవో జారీ చేయడంతో ప్రసుత్తం వేతనం రూ. 8,500 నుండి రూ. 11,050 చేరుకున్నది. గతంలో చాలీ చాలీని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బంది పడే వారు. గోపాలమిత్రలు 2014 నుండి రూ. 3,500 వేతనం అందుకున్నారు. 2017లో ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయంతో నెలకు రూ. 8,500 చొప్పున ఇచ్చారు. మళ్లీ రెండోసారి జీతం పెంచడంతో వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### రాష్ట్ర ముఖ్యమంత్రి, పశుసంవర్ధకశాఖ మంత్రి, సిర్పూర్ ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం...

గోపాల మిత్రులకు 30శాతం వేతనాన్ని పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ నిర్ణయం తీసుకోవడంతో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా 19 మంది లబ్ధి పొందనున్నారు. గోపాల మిత్రలు మంగళవారం సిర్పూర్ (టి)లోని పశువైద్యశాల ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గోపాల మిత్రులు 2002 నుండి పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్నారు. ప్రతీ రోజు ఉదయాన్నే క్షేత్రస్థాయికి వెళ్లి పశువుల సంరక్షణపై పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, పశువులకు కృత్రిమ గర్భధారణ టీకాలు వ్యాధుల నివారణ గురించి వివరిస్తున్నామని గోపాల మిత్రలు తెలిపారు.

### తెలంగాణ ప్రభుత్వం మా సేవలను గుర్తించింది



**- దేటి రమేష్‌బాబు, గోపాల మిత్ర, కాగజ్‌నగర్**

మా సేవలను తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. మేము తక్కువ వేతనంతో పనిచేస్తు వచ్చాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసిఆర్ రెండు సార్లు మా వేతనాన్ని పెంచారు. మా సేవలను గుర్తించి ప్రభత్వుం వేతనం పెంచడం మాకెంతో ఆనందాన్నించింది.

### వేతనాల పెంపు సంతోసాన్నిచ్చింది



**- డోంగ్రి ప్రకాష్, కుమ్రం భీం జిల్లా అధ్యక్షుడు,గోపాల మిత్ర,**

గోపాల మిత్రలుగా మేము ఏళ్ల నుండి పనిచేస్తున్నాం. మా శ్రమను ప్రభుత్వం గుర్తించింది. ఒక్కో వర్గం కష్టాలను ఒక్కోసారి తీరుస్తున్నారు. దసరా కానుకగా ముఖ్యమంత్రి కేసిఆర్ మాకు జీతాలు పెంచుతూ జీవో జారీ చేయడం హర్షించదగ్గ విషయం. రాష్ట్ర ఏర్పడి తర్వాత రెండోసారి వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకుని మాకు అండగా నిలబడుతున్నారు. వేతనాలు పెంచడంతో మాకు ఎంతో సంతోషంగా ఉంది. హర్షనీయం.

### మా శ్రమను గుర్తించిన ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



**- సిహెచ్ భాస్కర్, గోపాల మిత్ర, సిర్పూర్(టి)**

గత కొన్నినేళ్లగా పశు సంవర్ధకశాఖలో గోపాల మిత్రలుగా పనిచేస్తున్నాం. ప్రభుత్వం తమకు 30శాతం వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. మా శ్రమను గుర్తించి రెండో సారి తమ వేతనాలు పెంచడంతో రూ. 8,500 నుండి రూ. 11,050 వేతనం అందనుంది. మా శ్రమను గుర్తించి వేతనాలు పెంచిన ప్రభుత్వానికి సీఎం కేసిఆర్‌కు రుణపడి ఉంటాం.

## స్వర్ణపతకాలు సాధించిన ఆదర్శ విద్యార్థులు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి స్వర్ణపతకాలు సాధించినట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వర్ణ పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఫెడరేషన్ కప్‌లో కబడ్డీ, ఖోఖో పోటీల్లో జాతీయ స్థాయి స్వర్ణ పథకాలు సాధించారని తెలిపారు. ఈనెల 8 నుండి 10వ తేది వరకు మహారాష్ట్రంలో ఐపిఎస్ఎఫ్, ఎస్ఏఎఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఫెడరేషన్ కప్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి అండర్-17 కబడ్డీ పోటీల్లో బాలికల విభాగంలో మహారాష్ట్ర జట్టుపై గెలుపొందిన స్వర్ణ పతకం సాధించారన్నారు. అదే విధంగా అండర్-14 ఖోఖో పోటీల్లో బాలుర విభాగంలో ఉత్తర ప్రదేశ్ జట్టుపై విజయం సాధించిన స్వర్ణ పతకం సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన వారిలో పావని, సంజన, సాయిదీక్ష,శాలిని, మనశ్వని, అనవియ, వినిల్, జశ్వంత్, విక్రమ్, అభిరామ్, కృష్ణ ఉన్నారు.





## పేదింటి ఆడబిడ్డలకు వరం.. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్

### - ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాధిముబారక్ పథకం వరంగా మారిందని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులకు మంజూరైన 42 కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసిఆర్ సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం పెళ్లిళ్ల చేసుకున్న ఎంతో మంది ఆడబిడ్డలకు ఆసరాగా నిలుస్తుంనది అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్‌తో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ కంది మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. లబ్ధిదారులకు చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, ఎంపిపి చీపిరిశెట్టి శంకర్, కౌన్సిలర్లు, ప్రజ ప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆశ్రమ పాఠశాల క్రీడల అధికారిగా మధుసూదన్

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆశ్రమ పాఠశాల క్రీడల అధికారిగా మధుసూదన్ నియామకం అయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఐటిడిఏ పీఓ వరుణ్‌రెడ్డి ఉత్తర్వుల మేరకు జిల్లా క్రీడల అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఆసిఫాబాద్,ప్రభాతవార్త



ఆసిఫాబాద్ పట్టణంలో ఎటువంటి దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ రాణాప్రతాప్ వ్యాపారస్థులకు సూచించారు. బుధవారం పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వ్యాపారస్థులకు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పట్టణంలో చట్ట వ్యతిరేకమైన పనులు జరగకుండా, దొంగతనాలు జరగకుండా పట్టణంలోని ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలు అమర్చాలని, ప్రైవేటు సెక్యూరిటి గార్డులను నియమించాలని తెలిపారు. దీంతో రాత్రి సమయాల్లో ఎటువంటి నష్టం జరగకుండా చూడడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు గంగన్న, రమేష్, వ్యాపారస్థులు గుండా ప్రమోద్, వినేష్,రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడవద్దు... అండగా ఉంటాం

**- చిన్నారులను చదివిస్తాం - కట్ట మల్లేశం కుటుంబానికి కలెక్టర్ భరోసా**



**వేములవాడ, ప్రభాతవార్త :** ఇటీవల అనారోగ్యంతో మరణించిన కట్ట మల్లేశం కుటుంబాన్ని ఆదుకుంటామని, కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి హామీ ఇచ్చారు. రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటిఆర్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం వేములవాడ గ్రామీణ మండలం వట్టెంల గ్రామంలో పర్యటించి, కట్ట మల్లేశం కుటుంబ సభ్యులను కలెక్టర్ పరామర్శించారు. రెక్కల కష్టం చేసుకుని కుటుంబాన్ని పోషించే ఇంటికి పెద్ద దిక్కు అయిన మల్లేశం అనారోగ్యంతో మృతిచెందడం దురదృష్టకరమని కలెక్టర్ అన్నారు. కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మల్లేశం భార్య లతతో మాట్లాడి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్న ఇల్లు ఉందని, ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారని, వ్యవసాయం, ఇతర ఆస్తులేవి లేవని, ప్రస్తుతం గ్రామ సమైక్య సహాయకురాలిగా పనిచేస్తున్నాని లత కలెక్టర్‌కు వివరించారు. చిన్నారులు మోక్షిత్, కావిణ్యలను వారి కోరిక మేరకు ప్రస్తుతం ఏ పాఠశాలలో చదువుతున్నారో అదే పాఠశాలలో చదివిస్తామని హామీ ఇచ్చారు. తాను డిగ్రీ పూర్తి చేశానని, ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని వేడుకోగా, ఉదో ్యగం ఇప్పించేందుకు కృషిచేస్తామని కలెక్టర్ అన్నారు. తక్షణ సహాయం కింద 15 వేలు ఆర్థికసాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్, వేములవాడ ఆర్డీవో పవన్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి పి.లక్ష్మీరాజం, తహసీల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న జిల్లా ప్రిన్సిపాల్ మరియు సెషన్స్ జడ్జి



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపాల్ మరియు సెషన్స్ జడ్జి ఎన్.ప్రేమలత బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు వారికి సాదర స్వాగతం పలుకగా, జడ్జి ప్రేమలత కోడెమొక్కు చెల్లించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర ్చకులు స్వామివారి ప్రసాదం చిత్రపటం అందించారు.

## రామగుండంలో మహిళా పోలీస్ స్టేషన్ కావాలని హోం మంత్రిని కోరిన ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని మంగళవారం రామగుండం పర్యటనకు వచ్చిన రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ, డిజిపి మహేందర్ రెడ్డిని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వినతి పత్రాన్ని అందజేసి కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వారికి స్థానిక మహిళల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## రాజన్న హుండీ 41 రోజుల ఆదాయం కోటి 49 లక్షలు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి గత 41 రోజులుగా భక్తులు సమర్పించిన వివిధ కానుకల ద్వారా కోటి 49 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో డి.కృష్ణప్రసాద్ తెలిపారు. బుధవారం ఈవో పర్యవేక్షణలో ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో గత 41 రోజులుగా భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కానుకల హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు రూపేణా ఒక కోటి 49 లక్షల 7 వేల 306 రూపాయలు, బంగారం 207 గ్రాముల 500 మిల్లీ గ్రాములు, వెండి 13 కిలోల 500 గ్రాములు ఆదాయంగా సమకూరినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, నటరాజ్, పూజిత, తిరుపతిరావు, వరి నర్స య్య, హరిహరనాథ్, గుండి నరసింహమూర్తి, లక్ష్మణమూర్తి, నాగుల మహేష్, అరుణ్, ఏఈలు శేఖర్, రాంకిషన్‌రావు, అకౌంట్స్ అడ్వయిజర్ ఆగంరావు, ఒన్నారం భాస్కర్, ఇంచార్జి అకౌంట్ సూపరిండెంట్ వెల్ది సంతోష , అకౌంట్ క్యాషియర్ రాజేందర్, ఎడ్ల శివసాయి, నక్క తిరుపతి, అవుట్ సోర్సి ంగ్ సిబ్బ ందితోపాటు స్వచ్ఛంద సేవకులు, రాజరాజేశ్వరస్వామి సేవా సమితి భజన మండలి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఓసిపి 5ని, టిటిసి సిమ్యులేటర్‌ను సందర్శించిన సింగరేణి డైరెక్టర్లు





**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5ని సంస్థ డైరెక్టర్ ఇఅండ్ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ పిపి అండ్ ఫైనాన్స్ ఎన్.బలరాం వేర్వేరుగా బుధవారం సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను వ్యూ పాయింట్ ద్వారా వారు పరిశీలించారు. వేర్వేరుగా జరిగిన ఈ సందర్శనల్లో ఆరీ 1 ఏరియా ఇన్‌ఛార్జి జిఎం బి.సైదులు, ఏరియా ఇంజనీర్ జగన్మోహన్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్ మెనేజర్లు అనిల్ గబాలే, గోవింద రావు, సేఫ్టీ ఆఫీసర్ పొనగోటి శ్రీనివాస్, సర్వే అధికారి అలీ, ప్రాజెక్ట్ ఇంజనీర్ వెంకటేశ్వర్ రావు తదితరులున్నారు. అదేవిధంగా టిటిసిలోని నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన సిమ్యులేటర్ యంత్రాలను డైరెక్టర్ ఇఅండ్ఎం డి.సత్యనారాయణ రావు బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్జీ 1 ఏరియా ఇన్‌ఛార్జి జిఎం బి.సైదులు, ఏరియా ఇంజనీర్ జగన్మోహన్ రావు, డిజిఎం టిటిసి వెంకట రమణ, ఎస్ఇ రామయ్య, డివై ఎస్ఇలు అశోక్ రావు, రాజశేఖర్, సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి తదితరులున్నారు.

## జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం

**- ఆహార భద్రత చట్టం 2013 కార్యక్రమం - జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మీటింగ్ హాల్లో పౌరసరఫరాల శాఖ జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం, ఆహార భద్రత చట్టం 2013 కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించిన అదనపు జిల్లా కలెక్టర్ బిఎస్.లత,వివిధ జిల్లా అధికారులు, డిఆర్డీవో వినోద్ కుమార్,ఎస్సీ వెల్ఫేర్ రాజ్‌కుమార్,జెడ్పిసిఓ రామాంజునేయులు, డిడబ్ల్యూ నరేష్,ప్రజాప్రతినిధులు, పౌర సరఫరా శాఖ అధికారులు, ప్రజాప్రతినిదులు, తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు అధికారుల అధికారిక ఫోన్ నెంబర్‌ల మార్పు

**- రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమీషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ పరిధిలోని పోలీసు అధికారుల అధికార ఫోన్ నెంబర్లలో మార్పు చేయడం జరిగిందని రామగుండం సిపి ఎస్.చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గతంలో పోలీసు అధికారుల వద్ద ఉన్న అధికారిక నెంబర్లు ఇకపై పని చేయవని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని, నేటి నుంచి కొత్త అధికారిక ఫోన్ నెంబర్‌లలో పోలీసు అధికారులు అందుబాటులో ఉంటారని సిపి తెలిపారు. రామగుండం కమీషనరేట్ డిసిపి అడ్మిన్ 8712656501, పెద్దపల్లి డిసిపి 8712656501, పెద్దపల్లి ఎసిపి 8712656504, గోదావరిఖని ఎసిపి 8712656515, అదేవిధంగా పెద్దపల్లి సిఐ 8712656505, ఎస్ఐ వన్ 8712656506, ఎస్ఐ టూ 8712656507, ధర్మారం ఎస్ఐ 8712656508, బసంతనగర్ ఎస్ఐ 8712656509, సుల్తానాబాద్ సిఐ 8712656510, ఎస్ఐ 8712656511, కాల్వ శ్రీరాంపూర్ ఎస్ః 87126565012, జూలపల్లి ఎస్ఐ 8712656513, పోత్కపల్లి ఎస్ఐ 8712656514, గోదావరిఖని వన్‌టౌన్ సిఐ వన్ 8712656516, సిఐ టూ 8712656517, ఎస్ఐ వన్ 8712656518, ఎస్ఐ 2 8712656519, టూటౌన్ సిఐ వన్ 8712656520, సిఐ టూ 8712656521, ఎస్ఐ 87126565212, ఎస్ఐ కమాన్‌పూర్ 8712656523, సిఐ రామగుండం 8712656524, ఎస్ఐ 8712656525, ఎస్ఐ ఎన్టీపీసీ 8712656526, ఎస్ఐ అంతర్గాం 8712656527, సిఐ మంథని 8712656528, ఎస్ఐ 1 8712656529, ఎస్ఐ 2 8712656530, ఎస్ఐ ముత్తారం 8712656531, ఎస్ఐ రామగిరి 8712656532, రామగుండం ట్రాఫిక్ ఎసిపి 8712656579, ట్రాఫిక్ సిఐ రామగుండం 8712656580, పెద్దపల్లి 8712656581లకు సంప్రదించాలని సూచించారు.

## గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్షల సందేహాల నివృత్తికి కాల్ సెంటర్ ఏర్పాటు

**- కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షల సందేహాల నివృత్తికి కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు సంబంధించి సందేహాల ను అభ్యర్థు లు 7995070702 ఫోన్ నెంబర్ తెలికి నివృత్తి చేసుకోవాలని సూచించారు. హాల్ టికెట్‌లను ఇప్పటి వరకు డౌన్ లోడ్ చేసుకొని వారు వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. బయోమెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 8.30గంటల నుంచి పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని అన్నారు. ఉదయం 10.15నిమిషాల తరువాత పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదని తెలిపారు. హాల్ టికెట్‌తోపాటు బ్లూ, బ్లాక్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు తీసుకొని రావాలని, అభ్యర్థులు ఒక రోజు ముందు పరీక్ష కేంద్రానికి వెళ్లి పరీక్షా కేంద్రాన్ని ధ్రువీకరించుకోవాలని సూచించారు.